జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 131 | హైదరాబాద్, మార్చి 03 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# కేసీఆర్ కొత్త లెక్క..!

## ఆ నేతలందరికీ షాక్.. వారికి టికెట్లు కష్టమేనా..?

తెలంగాణ రాజకీయం వేడెక్కింది. తెలంగాణ ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తాము ముందస్తు ఎన్నికలకు వెళ్లబోమని పలుసార్లు క్లారిటీ ఇచ్చినా.. తెలంగాణలో మాత్రం ముందస్తు ఎన్నికల హడావిడి కనిపిస్తోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రంగంలోకి దిగడంతో.. టీఆర్ఎస్ మరోసారి ఎన్నికల కోసం భారీ ప్లాన్ చేసిందనే చర్చ మొదలైంది. గతంలో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో 90 శాతం మందికి మళ్లీ టికెట్ల ఇచ్చి గెలిపించుకున్న టీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఈసారి మాత్రం అలాంటి ఆలోచన చేయకపోవచ్చనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వం కంటే స్థానిక ఎమ్మెల్యేల పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఎక్కువగా ఉందని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పలు సర్వేల ద్వారా నివేదికలు వచ్చాయని.. ఒకవేళ ప్రశాంత్ కిశోర్ టీమ్ నిర్వహించబోయే సర్వేలోనూ అదే రకమైన అభిప్రాయం వ్యక్తమైతే... అనేక మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి టికెట్ ఉండకపోవచ్చని చర్చ జరుగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఈసారి ఎంత మంది టికెట్ దక్కదనే విషయం కాసేపు పక్కన పెడితే.. టికెట్ కోసం ద్విముఖ పోటీ నెలకొన్న పలు సీట్ల విషయంలో టీఆర్ఎస్ అధినేత కొత్త ఆలోచన చేస్తున్నా రనే చర్చ సాగుతోంది. (మిగతా 2లో..)

## బీహార్ అధికారులే రాష్ట్రాన్ని శాసిస్తున్రు



హైదరాబాద్ : సీఎం కేసీఆర్.. బీహార్ అధికారులను గుప్పిట్లో ఉంచుకుని రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. కీలక శాఖల్లో బీహారీ ఐఏఎస్ లు, ఐపీఎస్ లే ఉన్నారన్నారు. నీటి పారుదల శాఖ కమిషనర్ , స్పెషల్ సీఎస్ రజత్ కుమార్, మున్సిపల్ శాఖ అరవింద్ కుమార్, ఐటీ చూసే జేయేఎస్ రంజన్ , సందీప్ సుల్తానియా.. వీళ్ళే రాష్ట్రాన్ని శాసిస్తున్నారన్నారు. ఇక్కడి ప్రాంత ఐఏఎస్ లకు అన్యాయం జరుగుతోందన్నారు. 157 మంది ఐఏఎస్ లలో ప్రతిభావంతులు లేరా అని ప్రశ్నించారు. ఒక్కో అధికారి కింద ఐదారు శాఖలున్నాయన్నారు. కేసీఆర్ మూలాలు బీహార్ లో ఉన్నాయని మరోసారి రుజువైందన్నారు. సీఎం, సీఎస్ కలిసే ధరణి తెచ్చామన్నారు. ధరణి పోర్టల్ లో మొత్తం తప్పులే ఉన్నాయన్నారు. ధరణి లోపాలతో చాలా చోట్ల గొడవలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ తప్పిదాలతోనే హత్యలు జరుగుతున్నాయన్నారు. నిన్ననే ఇబ్రహీంపట్నంలో ఇద్దరి రియల్టర్ల హత్య జరిగందన్నారు. ధరణి పోర్టల్ లో లోపాలతోనే ఈ హత్యలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్ చుట్టు పక్కల భూములు కాజేస్తున్నారన్నారు.రెవెన్యూ అధికారులు పాత యజమానులకే పట్టాలిచ్చారన్నారు. వేల కోట్ల భూ కుంభకోణాలకు పాల్పడుతున్నారన్నారు. 20ఏళ్ల క్రితం ఉన్న భూ యజమానులు పేర్లు ధరణిలో వస్తున్నాయన్నారు. దీంతో భూమి కొన్న ఓనర్లు ఆగమై హత్యలకు గురవుతున్నారన్నారు. (మిగతా 2లో..)

## స్టార్టప్ రంగానికి అండగా నిలుస్తాం..

### సాంకేతికతకు పెద్దపీట వేస్తాం.. త్వరలో 5జీ స్పెక్ట్రమ్ వేలం.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



ఢిల్లీ : ఈ ఏడాది బడ్జెట్ సకాలంలో అమలయ్యేలా చూడాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆయన వెబ్‌నార్ ద్వారా అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. వెబ్‌నార్‌లో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్ 2022 గురించి వివరించిన ప్రధాని మోడీ, ప్రభుత్వం నమ్మకంగా పురోగతిని సాధించిందని, "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెమీకండక్టర్స్, స్పేస్ టెక్నాలజీ జెనోమిక్స్, ఫార్మాస్యూటికల్స్, క్లీన్ టెక్నాలజీస్ టు 5జి" వంటి రంగాలలో సానుకూలంగా పెట్టుబడిదారులు పెట్టుబడులు పెడుతున్నట్లు చెప్పారు. 5వ తరం ఇంటర్నెట్ సేవలపై కూడా మాట్లాడారు. భారతీయులకు కొత్త సాంకేతికతను అందించే పనిలో ప్రభుత్వం ఉందని, దాని కోసం ప్రభుత్వం 5జి స్పెక్ట్రమ్ వేలం కోసం రోడ్‌మ్యాప్‌ను రూపొందించిందని గుర్తు చేశారు.స్టార్టప్ రంగంలో ప్రభుత్వాలు చేస్తున్న కృషిని అభినందిస్తూ, భారతదేశాన్ని ప్రపంచంలోని ప్రముఖ, మూడో అతిపెద్ద వ్యవస్థగా మార్చినందుకు, ఈ రంగానికి ప్రభుత్వం నుండి మరింత సహాయం అందిస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. (మిగతా 2లో..)



## కేసీఆర్ ఓ మోనార్క్: ఉత్తమ్

సూర్యాపేట: గవర్నర్ వ్యవస్థను కించపరుస్తున్న కేసీఆర్ ఓ మోనార్క్ అని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. (మిగతా 2లో..)

## ఆధ్యాత్మికతతోనే విశ్వశాంతి సాధ్యం : ఉపరాష్ట్రపతి



ఆధ్యాత్మికత ఆయుధంగానే విశ్వశాంతికి, సర్వమానవ సౌభ్రాతత్వానికి భారతదేశం బాటలు వేయనుందని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. వేదకాలం నుంచి ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న ఆధ్యాత్మిక వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఆయన సూచించారు. బుధవారం విజయవాడలో శ్రీ జగన్నాథ స్వామి తత్వాలను వివరిస్తూ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ కుమారుడైన ప్రసేన్ జిత్ హరిచందన్ నేతృత్వంలోని 'డివైన్ క్యాప్సూల్' సంస్థ తీసుకొచ్చిన 'జగన్నాథాష్టకం' సీడీని ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు పూరీ సందర్శన (మిగతా 2లో..)

## నేడు యూపీలో ఆరో విడత పోలింగ్



లక్నో: ఉత్తర్‌ప్రదేశ్‌లో ఆరో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అంబేడ్కర్ నగర్, బల్‌రాంపూర్,సిద్ధార్థ్ నగర్, బస్తీ, సంత్‌కబీర్ నగర్, మహారాజ్‌గంజ్, గోరఖ్‌పూర్, ఖుషీనగర్, బలియా, దియోరియా జిల్లాల్లోని 57 నియోజకవర్గాల్లో గురువారం ఎన్నిక జరగనుంది. 2.14 కోట్ల మంది ఓటర్లు 676 మంది భవితవ్యాన్నిఈవీఎంలలో భద్రపర్చనున్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తుండగా.. ఆయన బరిలో నిలిచిన గోరఖ్‌పూర్ నియోజకవర్గంలో ఇదే దశలో ఓటింగ్ జరగనుంది. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ కుమార్ లల్లూ, బీజేపీకి గుడ్ బై చెప్పి సమాజ్‌వాదీ పార్టీలో చేరిన స్వామి ప్రసాద్ మౌర్య కూడా ఈ దశలోనే (మిగతా 2లో..)

## మార్చి 14న వ్యక్తిగతంగా హాజరుకండి



హైదరాబాద్: కోర్టు ధిక్కరణ కేసులో మార్చి 14న వ్యక్తిగతంగా హాజరుకావాలని తెలంగాణ చీఫ్ సెక్రటరీ, జైళ్ల శాఖ డీజీ, ఐజీ, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలను హైకోర్టు ఆదేశించింది. జైళ్ల శాఖలో పనిచేస్తున్న మహిళా సూపరింటెండెంట్లకు పదోన్నతులు కల్పించాలన్న ఆదేశాలు ధిక్కరించినందుకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రమోషన్లలో 13శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలంటూ చంచల్ గూడ జైలు మహిళా సూపరింటెండెంట్ (మిగతా 2లో..)


## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను హత్య చేసేందుకు ప్లాన్..

### కుట్రను భగ్నం చేసిన పోలీసులు..




హైదరాబాద్ : ఏకంగా రాష్ట్ర కేబినెట్‌లోని ఓ మంత్రినే టార్గెట్ చేశారు. మర్డర్ చేసేందుకే స్కెచ్ వేశారు. హైదరాబాద్‌లో తీగ లాగితే ఢిల్లీలో డొంక కదులుతోంది. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హత్య కుట్రను ఛేదించారు హైదరాబాద్ పోలీసులు. సుపారీ గ్యాంగ్‌తో చంపేందుకు ప్లాన్ చేసినట్లు తేల్చారు. ఇందుకోసం ఏకంగా 12 కోట్ల రూపాయల డీల్ కూడా సెట్ చేశారు. ఫరూక్ అనే వ్యక్తికి ఈ సుపారీ మొత్తాన్ని ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. అయితే అప్రూవర్‌గా మారిన ఫరూక్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంచలనం బయటకు వచ్చింది. హత్య కుట్రపై పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో కేసు నమోదైంది. ఈ ప్లాన్‌లో భాగస్వాములైన నాగరాజు, యాదయ్య, విశ్వనాథ్‌ను నిన్న హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు పోలీసులు.. నాగరాజుపై గతంలోనూ పలు హత్య కేసులు ఉన్నట్లు గుర్తించారు..ఈ ముగ్గురు ఇచ్చిన సమాచారంతో హత్య కుట్రలో భాగస్వామి అయిన మున్నూరు రవిని ఢిల్లీలోని బీజేపీ నేత మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి క్వార్టర్‌లో అరెస్ట్ చేశారు పోలీసులు.

## పుతిన్.. యుద్ధ నేరస్తుడు



బ్రిటన్ : ఉక్రెయిన్ లో రష్యా యుద్ధ నేరాలకు పాల్పడు తోందన్న ఆరోపణలపై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు ప్రాసిక్యూటర్ దర్యాప్తునకు సిద్ధమైంది. దీనిపై బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ తీవ్రస్థాయిలో స్పందించారు. పార్లమెంటులో ఆయన మాట్లాడుతూ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ను ఒక యుద్ధ నేరస్తుడని అని అన్నారు. పుతిన్ నాయకత్వంలోని రష్యా... ఉక్రెయిన్ లో ఇప్పటికే పలు యుద్ధ నేరాలకు పాల్పడిందని ఆరోపించారు. అమాయక ప్రజలపై బాంబులు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా యుద్ధ నేరాలపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు దర్యాప్తునకు అన్ని బ్రిటన్ చట్టసభల సభ్యులందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారుబ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్. ఉక్రెయిన్ లో రష్యా ముమ్మాటికీ యుద్ధ నేరాలకు పాల్పడిందని.. పుతిన్ నేరాలను అందరూ చూశారని అన్నారు. అవి కచ్చితంగా యుద్ధ నేరాలే అవుతాయని.. క్రిమినల్ న్యాయస్థానం ప్రాసిక్యూటర్ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించి ఉంటారని తెలిపారు. బ్రిటన్ రాజకీయ పక్షాలన్నీ మద్దతిస్తాయని భావిస్తున్నాను అని అన్నారు బోరిస్ జాన్సన్.



## నేడు యూపీలో ఆరో విడత పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. యూపీలో మొత్తం 403 అసెంబ్లీ స్థానాలుండగా.. గత ఐదు దశల్లో 292 సీట్లలో ఓటింగ్ పూర్తైంది. పూర్వాంచల్‌లోని 57 నియోజకవర్గాల్లో రేపు ఓటింగ్ జరగనుంది. మిలిగిన 54 నియోజకవర్గాల్లో మార్చి 7న ఎన్నిక నిర్వహించనున్నారు. మార్చి 10న ఫలితాలు వెలువడుతాయి.

## కేసీఆర్ కొత్త లెక్క..!

(మొదటి పేజీ తరువాయి)

గత అసెంబ్లీ ఎన్నికల్లో 88 సీట్లు గెలుచుకున్న టీఆర్ఎస్‌లోకి పలువురు కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలు వచ్చి చేరారు. దీంతో ఇప్పుడు వారి సొంత నియోజకవర్గాల్లో వారికి టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతల నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది.తెలంగాణలో ఇలాంటి సీట్లు 20 వరకు ఉన్నాయి. ఈ సీట్లలో ఎవరికి టికెట్ ఇచ్చినా.. మరొకరు పార్టీ గెలుపు కోసం సహకరిస్తారనే గ్యారంటీ లేదు. దీంతో ఇలాంటి సీట్లలో టికెట్ కోసం పోటీ పడే నేతలకు కేసీఆర్ షాక్ ఇవ్వనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి సీట్లలో ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే, గతంలో ఎమ్మెల్యేగా వ్యవహరించిన నేతలకు కాకుండా మరో వ్యక్తిని తెరపైకి తీసుకొచ్చి వారికి టికెట్ ఇచ్చే ఆలోచనలో కేసీఆర్ ఉన్నారని.. అలాంటి నేతల కోసం ఇప్పటికే టీఆర్ఎస్ నాయకత్వం అన్వేషణ కూడా మొదలుపెట్టిందని టీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఒకవేళ నేతల మధ్య సఖ్యత, అంగీకారం కుదిరితే ఎవరో ఒకరికి టికెట్ ఇవ్వాలని.. అలా కుదరని పక్షంలో కచ్చితంగా పాతవారిని పక్కనపెట్టి కొత్తవారికి టికెట్ ఇవ్వాలనే ఆలోచనలో గులాబీ పార్టీ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. మొత్తానికి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ నాయకత్వం ఆలోచనలో, వ్యూహాలు గతానికి భిన్నంగా ఉండబోతున్నాయనే ఊహాగానాలు జోరందుకున్నాయి.

## ఆధ్యాత్మికతతోనే విశ్వశాంతి సాధ్యం : ఉపరాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా విష్ణు రూపమైన జగన్నాథుడి లీలా వినోదాన్ని కీర్తిస్తూ ఈ జగన్నాథాష్టకం పఠించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. భారతదేశం అపారమైన ఆధ్యాత్మిక సంపదకు నిలయమని, అలాంటి ఆధ్యాత్మిక భావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకుని మానసిక ప్రశాంతతను పొందాల్సిన అవసరముందన్నారు. కరోనా సమయంలో ఇళ్లలోనుంచి బయటకు రాలేని సందర్భంలో చాలా మంది శారీరక ఆరోగ్యం కోసం యోగ, మానసిక ఆరోగ్యానికి ధ్యానం, ఆధ్యాత్మికత మార్గాన్ని అనుసరించారన్నారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సంతులనంలో ఉంచుకోవడం అవసరమవుతోందన్న ఉపరాష్ట్రపతి ఇందుకోసం ఆధ్యాత్మికతే సరైన మార్గమన్నారు. స్వామి జగన్నాథుడికి ఒడిశాతోపాటు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా కుల, ప్రాంతాలకు అతీతంగా భక్తులున్నారన్నారు. సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కూడి పురీ కేంద్రంగా భక్తులకు సౌభ్రాతత్వాన్ని జగన్నాథుడు బోధించిన అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని.. మన సమాజంలోనూ ఇదే భావనతో శాంతి, సామరస్యాలు పెంపొందించేందుకు కృషిచేయాలన్నారు. ఈ సీడీని తీసుకురావడంలో శ్రమించిన ప్రసేన్ జిత్ హరిచందన్, గాయకుడు సురేశ్ వాడేకర్, సంగీత దర్శకుడు జగ్యాన్ దాస్ తో పాటు తెరవెనక శ్రమించిన ప్రతి ఒక్కరినీ ఉపరాష్ట్రపతి పేరు పేరునా అభినందించారు.

## బీహార్ అధికారులే రాష్ట్రాన్ని శాసిస్తున్రు

(మొదటి పేజీ తరువాయి)

జీహెచ్ఎంసీ ఎన్నికలకు ముందు రజత్ కుమార్ 30 లక్షల ఓట్లు తొలగించారన్నారు. అందుకే ఇరిగేషన్ శాఖకు ట్రాన్స్ ఫర్ చేశారన్నారు. అరవింద్ కుమార్ మున్సిపల్ శాఖను ఆగం చేస్తుండన్నారు. అరవింద్ కుమార్, కేటీఆర్ కలిసి బిల్డింగ్ అనుమతుల్లో ఎన్ని కోట్లు దండుకుంటున్నారో త్వరలోనే బయట పెడతామన్నారు. ఐపీఎస్ అంజన్ కుమార్ కూడా ఏపీ క్యాడరేనని ఇక్కడ ఎవరూ లేనట్లు బీహార్ ఐపీఎస్ అధికారికి డిజిపి పదవి కట్టబెట్టారన్నారు. వీళ్ళే కాదు.. ఎన్నికల వ్యూహకర్త కూడా పీకే బీహార్ వాడేనన్నారు. తెలంగాణ మూలాలను కేసీఆర్ కాలరాస్తున్నారని..ఇది తెలంగాణ ఉనికికే ప్రమాదమన్నారు.

**సోమేశ్ కు సీఎస్ అయ్యే అర్హత లేదు**

సీఎస్ అయ్యే అర్హత లేకున్నా సోమేష్ కుమార్ ను సీఎస్ చేశారన్నారు రేవంత్. సోమేశ్ కుమార్ 1997 నుంచి 1999 వరకు ఐఏఎస్ పదవిని వదిలి ఐటీ కంపెనీలో పనిచేశారన్నారు. ఇలా రెండు మూడు సార్లు జాబ్ మానేశాడని..1989 నుండి 2020 వరకు ఏడేళ్లు సర్కార్ పోస్టుల్లో పనిచేయలేదన్నారు. సీఎస్ కు అర్హత లేదని.... ప్రిన్సిపల్ సెక్రెటరీ హోదాకే అర్హత ఉందన్నారు. సోమేశ్ కుమార్ ఇన్ఫర్మేషన్ కావాలని ఆర్టీఐ కింద వేసిన ఇవ్వడం లేదన్నారు. 2017 నుంచి 22 వరకు సోమేశ్ కుమార్ పై కేసు ఉన్నా కోర్టుల్లో వాదనలు జరగడం లేదని.. అందర్నీ మేనేజ్ చేస్తున్నాడన్నారు. సర్కార్ న్యాయవాదులు కూడా మాట్లాడడానికి ముందుకు రావడం లేదన్నారు. సోమేశ్ కుమార్ కేంద్ర, రాష్ట్ర సర్కార్ ల ను మేనేజ్ చేస్తున్నాడన్నారు.

## కేసీఆర్ ఓ మోనార్క్: ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ రాజ్యాంగాన్ని పూర్తిగా అవమానపరుస్తున్నారని ఆయన మండి పడ్డారు. ప్రతిపక్షాలను, జుడీషియల్, పరిపాలనా వ్యవస్థ, మీడియా సహా అన్ని వ్యవస్థలను కేసీఆర్ సర్వనాశనం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఐఏఎస్,ఐపీస్ వ్యవస్థలంటేకేసీఆర్‌కుపడదనిఉత్తమ్ విమర్శించారు.

## మార్చి 14న వ్యక్తిగతంగా హాజరుకండి

(మొదటి పేజీ తరువాయి)

వెంకటలక్ష్మీ గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్?పై విచారణ జరిపిన న్యాయస్థానం రెండు నెలల్లో పదోన్నతుల ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించింది. అయితే గడువు ముగిసినా కోర్టు ఆదేశాలు అమలు కాకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఇవాళ దీనిపై విచారణ జరిపిన హైకోర్టు మార్చి 14న వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ తెలంగాణ సీఎస్, జైళ్ల శాఖ డీజీ,ఐజీ, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలను ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 14కు వాయిదా వేసింది.

## జీఎం కార్యాలయం ముందు ఐఎన్టీయూసీ ధర్నా




నస్పూర్, మార్చి 2, ప్రజాపాలన ప్రతినిధి : సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రెటరీ జనరల్ బి .జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను యాజమాన్యం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలోని 4 బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను వెంటనే విరమించు కోవాలన్నారు. కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలని, క్యాడర్ స్కీమ్ వెంటనే అమలు చేయాలి కోరారు. గని ప్రమాదంలో మరణించిన పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు స్పెషల్ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కోర్టులలో పెండింగ్ లో ఉన్న కార్మికుల వివిధ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. కొత్త అండర్ గ్రౌండ్ గనులను ప్రారంభించాలని, సిఎంపీఫ్ ట్రస్ట్ లో ఉన్న అవకతవకలకు సరిచెయాలని అన్నారు. నూతనంగా కట్టబోయే మెడికల్ కాలేజీలో 15% సింగరేణి కార్మికుల పిల్లలకు సీట్లు కేటాయించాలని కోరారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టీయూసీ కార్మికుల పక్షాన నిలబడి ఉద్యమిస్తుందని తెలిపారు . అనంతరం జీ.ఎం యం. సురేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు బీం రావు, జనరల్ సెక్రెటరీ గరిగే స్వామి, కోశాధికారి పాక వెంకటేశ్వర్లు, ఏరియా సెక్రెటరీ సమ్మ రాజయ్య, ఎస్ ఆర్ పీ–1 ఫిట్ సెక్రెటరీ వెంకటేష్, ఆర్కే న్యూటెక్ ఫిట్ సెక్రెటరీ మేధరి మహేందర్, ఆర్కే –5 చందు, వివిధ గనుల ఫిట్ కమిటీ నాయకులు రవిశంకర్, మనోజ్, తిరుపతి, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల మేరకు ఇసుక రీచ్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, మార్చి2, ప్రజాపాలన : ప్రజల అవసరాల మేరకు జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలోని గోదావరి నది తీరంలో ఇసుక రీచు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి తెలిపారు. బుధవారం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావుతో కలిసి ఇసుక రీచు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవసరాలు తీర్చడం కోసం జిల్లా ప్రజలకు అందుబాటులో ఇసుక రీచ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా ఇనుకను నేరుగా వినియోగదారులకు అందించేందుకు ఇసుక సరఫరా ప్రక్రియను మరింత సులభతరం చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగు తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సైతం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుకను అందించడం జరుగుతుందని, సంబంధిత గుత్తేదారులు పనులు వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ మండల తహశిల్దార్ రాజలింగం, మైనింగ్ ఏ.డి. బాలు, గ్రామ సర్పంచ్ లగిశెట్టి లక్ష్మీ. మండలంలోని సర్పంచ్లు, ఎం.పి.టి.సి.లు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జిల్లా పర్యటన చేయడం హర్షనీయం

**సిపిఎం జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**




ఆసిఫాబాద్ జిల్లా, మార్చి 02 , ప్రజాపాలన, ప్రతినిధి : ఈనెల 4వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి సి.హెచ్. సి ఉన్నతీకరుణ కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు రావడం ఎంతో సంతోషకరమని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మ రెడ్డి సి హెచ్ పి ఆస్పత్రి ప్రారంభించారని. కానీ నేటికి ప్రభుత్వ ఆస్పత్రిలో జనరల్ సర్జన్, గైనకాలజిస్ట్, ఫిజీషియన్, తదితర పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రజలకు వైద్యం అందడం లేదన్నారు. కావున ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా ఖాళీగా ఉన్న పోస్టులను భక్తికి హామీ ఇచ్చి వైద్యం నియమించాలని కోరారు.

## తాసిల్దార్, ఎంపీడీవోలకు అఖిలపక్ష నాయకుల వినతి పత్రం



బోనకల్, మార్చి 2 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలోని ఆర్ ఓ బి బ్రిడ్జి కింద ఉన్న బడ్డీ కోట్లను తొలగించే విషయంలో తాసిల్దార్ రాధిక, ఎంపీడీవో శ్రీదేవి లకు బుధవారం అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆర్ఓ బి బ్రిడ్జి ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులు గత కొన్ని సంవత్సరాల నుండి బడ్డీ కొట్లు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వాటిని తొలగించేందుకు జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు జారీ చేశారు. నిరుపేదలైన బడ్డీ కొట్ల నిర్వాహకులు మా జీవనాధారమైన బడ్డీ కోట్లను తొలగించవద్దని, 15 రోజుల గడువు ఇవ్వాలని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ భూక్యా సైదా నాయక్ ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, టిడిపి మండల అధ్యక్షులు రావట్ల సత్యనారాయణ, వైయస్సార్ టిపి నాయకులు ఇరుగు జ్ఞానేశ్, సిపిఎం బోనకల్ గ్రామ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గూగులోతు పంతు, వైస్ ఎంపీపీ గూగులోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.అఖిలపక్ష నాయకులతో తాసిల్దార్, ఎంపీడీవో లు మాట్లాడుతూ బడ్డీ కోట్లకు సంబంధించి మాకు ఎటువంటి సంబంధం లేదని జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేయడమే తమ బాధ్యతని అన్నారు. బడ్డీ కొట్లు పెట్టుకుని జీవనం కొనసాగించే నిరుపేదల పై మా ప్రమేయం ఏమీ లేదని మీరు కోరిన 15 రోజుల గడువును నేను ఇవ్వలేను అని, మీరు కలెక్టర్ తో మాట్లాడి నాకు సమాచార ఇవ్వండని ఆమె అన్నారు.

## అదనపు ఏఎస్పీ కి సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 02 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా అదనపు ఎస్పీ గా అచ్చేశ్వర్ రావు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించి నందున బుధవారం పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుల ఆధ్వర్యంలో తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గాదెవేణి మల్లేష్ యాదవ్ కు తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు తూమోజు సురేష్ చారి,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరామోజు భాస్కరా చారి, అశోక్ చారి, జిల్లా, రాష్ట్ర, కార్యదర్శి శ్రీమంతుల వేణుగోపాల్ చారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటయ్య చారి,మండల అధ్యక్షులు చిలుకూరి రాధా కృష్ణ చారి. కస్తూరి ప్రభాకర్ చారి, కస్తూరి రమేష్ చారి,లు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు గరిష్ఠ వయసు పెంపు

**మొదలైన దరఖాస్తుల స్వీకరణ**




బోనకల్, మార్చి 2 ప్రజా పాలన ప్రతినిధి:కేంద్రీయ విద్యాలయాల్లో 1వ తరగతిలో చేరే విద్యార్థుల కనిష్ఠ,గరిష్ఠ వయసుల్లో మార్పుచేశారు. 2022–23 విద్యా సంవత్సరంలో ప్రవేశం కోరే వారికి కనిష్ఠంగా ఆరేళ్లు, గరిష్ఠంగా 8 ఏళ్లు ఉండాలని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పేర్కొంది. రెండు వయసుల మధ్య ఉన్నవారికి కొత్త విద్యా సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తామని,అంతకంటే తక్కువ,ఎక్కువ వయసున్నవారి దరఖాస్తులు అనుమతించబోమని స్పష్టం చేసింది.గతంలో అయిదు నుంచి ఏడేళ్ల వరకు వయసు ఉన్న పిల్లలకు 1వ తరగతిలో ప్రవేశం ఉండేది. ఇప్పుడు నూతన జాతీయ విద్యా విధానాన్ని అనుసరించి కనీస వయసును 6 ఏళ్లకు,గరిష్ఠ వయసును 8 ఏళ్లకు పెంచింది. దివ్యాంగులకు గరిష్ఠ వయసులో 2 ఏళ్ల సడలింపు ఉండునని,దీని ప్రకారం ఒకటో తరగతిలో దరఖాస్తు చేసుకొనే పిల్లలు 2014 ఏప్రిల్ 1 నుంచి 2016 ఏప్రిల్ 1 మధ్య పుట్టినవారై ఉండాలి. దివ్యాంగులైతే 2012 ఏప్రిల్ 1 నుంచి 2016 ఏప్రిల్ 1 మధ్యలో జన్మించి ఉండొచ్చు. మార్చి 21వ తేదీ సాయంత్రం 7 గంటలవరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని వెల్లడించింది. మార్చి 25న తొలి,ఏప్రిల్ 1న రెండు, ఏప్రిల్ 8న మూడో ఎంపిక జాబితా ప్రచురిస్తామని తెలిపింది.రెండు,ఆపై తరగతుల ప్రవేశాలకు (11వ తరగతి మినహాయించి) ఆఫ్‌లైన్ విధానంలో ఏప్రిల్ 8 నుంచి 16వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఏప్రిల్ 21న ఎంపిక జాబితా విడుదల చేస్తారు.ఏప్రిల్ 22 నుంచి 28 మధ్యలో ఈ తరగతులకు ప్రవేశాలు పూర్తిచేస్తారు. దరఖాస్తులకు చివరి తేదీ జూన్ 30వ తేదీ వరకు నిర్ణయించారు.

## బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు సాయి కిరణ్**




మంచిర్యాల టౌన్, మార్చి02, ప్రజాపాలన: ఈనెల 7న ప్రవేశ పెట్టనున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని బీమారం ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు సాయి కిరణ్ డిమాండ్ చేశాడు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందుఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా విద్య రంగ సమస్యలు పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సానిత్, మండల ఉపాధ్యక్షులు రవితేజ, నాయకులు వినయ్, విజయ్, రాహుల్, అభిషేక్, ఆకాష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోన్కల్‌లో శివలింగం ప్రతిస్టాపన




జన్నారం రూరల్, మార్చి 02, ప్రజాపాలన: మండలం లోని పోన్కల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి నిలయంలో మంగళవారం శివలింగా ప్రతిస్టాపణ చేశారని దేవస్థానం పూజారి హరిదాసు తెలిపారు. ఈ సందర్భంగా రాత్రి గ్రామ భక్తులు విచ్చేసి శివ లింగమునకు పూల మాలల, దండలతో దర్శించుకున్నారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయా కమిటీ చైర్మన్ , కస్తూరి నగేష్, ఎంపిపి మాదాడి సరోజన, పోన్కల్ సర్పంచ్ జక్క భూమేష్, మందపల్లి వీరాచారి, తాళ్లపల్లి గంగన్న, కర్రే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్టార్టప్ రంగానికి అండగా నిలుస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

"నైపుణ్యం కోసం ఒక పోర్టల్ కూడా ప్రతిపాదించనట్లు తెలిపారు. 2022–2023 సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టారు. 2022–2023 బడ్జెట్‌పై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగం తర్వాత రాజ్య సభ డిప్యూటీ చైర్మన్ రాజ్యసభను ఒక నెల పాటు వాయిదా వేశారు. ఫిబ్రవరి 12 నుంచి మార్చి 13 వరకు సభ వాయిదా పడి మార్చి 14 నుంచి పార్లమెంట్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి.

# చరిత్రలో 2 మార్చి ప్రాముఖ్యత

## ఇది ప్రతి దళితుడు చదివి తెలుసుకోవలసిన విషయం.....



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు తన ఉన్నత విద్య ఎమ్.ఎ. సి హెచ్ డి . (ఎకానమీ) కొలంబియా యూనివర్సిటీ నుండి డి.ఎస్. సి. ఎవెర్మ్కన్సీ బోట్ల లండన్ యూనివర్సిటీ నుండి పూర్తి చేసుకొని శ్వదేశంనీ తిరిగి వచ్చారు. తిరిగి వచ్చిన తరువాత స్వాదేశంలో తన జాతి అగ్రకులాల హిందువులు మూలంగా ముఖ్యంగా బ్రాహ్మణుల మూలంగా ఎదుర్కొంటున్న సమాజిక వివక్ష. అంటరానితనం. అన్యాయాల పై పోరాటం చేయాల ని నిర్ణయించారు. ఆ ఆ నిర్ణయం మేరకు ఆయన శ్వ దేశంలో తన జాతి ఎదురోకుంటున్న సమాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రారంభించిన మొదటి ఉద్యమం మహాడ్ చెరువు ఉద్యమం..... మహారాష్ట్రలోనీ మహడ్ పట్టణంలో ఒక చెరువు ఉండేది. దానిని మహాడ్ చెరువు అని పిలిచేవారు. ఆ చెరువులోని నీటిని పశువులు కుక్కలు త్రాగడానికి హక్కు ఉండేది. కానీ తోటి హిందువులైన దళితులకు త్రాగడానికి హక్కు ఉండేది కాదు. ఆ చెరువు పరిసరల్లోని దళిత జాతి వారికి త్రాగడానికి నీరు లేక మహాడ్ చెరువులోనీ నీటిని త్రాగడానికి హక్కు లేక మురుగు కాలువలు లోని నీటిని తాగి అనారోగ్యాలకు గురయ్యేవారు. తన జాతి హిన డిపి చూసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మహాడ్ చెరువులోని నీటి హక్కు కోసం 1927లో మహడ్ చెరువు సత్యాగ్రహన్ని ప్రారంభించాడు. వేలాది తన జాతి సహచరులతో ఊరేగింపు. గా వెళ్ళి మహాడ్ చెరువులోని నీటిని తాకి అందులో నీటిని తాగాడు. ఈ సత్యాగ్రహం అనేక రోజులు సాగింది. ఈ సత్యాగ్రహం సందర్భంగానే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు 25 డిసెంబర్ 1927 నా మను ధర్మ శాస్త్రనీ దహనం చేశారు. ఉద్యమం దీర్ఘకాలం సాగింది. చివరికి కోర్టు మహాడ్ చరువు లోని నీటిని అందరూ ఉపయోగించుకునే హక్కు ఉందని తీర్పు చెప్పింది. నేడు మనం మన గ్రామంలోని చెరువులోని నీటిని ఇతర వర్గాలతో సమానంగా ఉపయోగించుకుంటున్న మంటే నాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చేసిన పోరాటమే కారణం.....

కలరామ్ మందిర్ సత్యగ్రహం తేది 2 మార్చ్ 1930.....

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు తన పోరాట ప్రస్థానంలో సాగించిన రెండవ ఉద్యమం కలరామ్ మందిర్ ప్రవేశ సత్యాగ్రహం. మహారాష్ట్ర ల్లోని నాసిక్ పట్టణంలో కలరామ్ మందిర్ (నల్లనిరామ్ మందిరము) ఉండేది ఈ మందిరంలో దళితులకు ప్రవేశం లేదు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దళితుల ప్రవేశం కోసం నీటీ దినం 1930 మార్చి రెండు దేవాలయాలు ప్రవేశం కోసం సత్యాగ్రహం ప్రారంభించి అనేక కష్టనష్టాలను ఓర్చి దళితులకు దేవాలయం ప్రవేశ హక్కు సాధించాడు. నేడు దళితులకు అన్ని దేవాలయాల్లో ప్రవేశ హక్కు లభించిందంటే అది ఏ దేవుడు ప్రసాదించింది రాదు నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు సాధించిన పోరాటమే కారణం. ఇదే కాదు నేడు నా జాతి సోదరులు అనుభవిస్తున్న ప్రతి సుఖం వెనక డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పోరాటం. కృషి. త్యాగం. దాగివుంది. జాతి సోదరులారా ఇంకా నైనా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను చదువుదాం. ఆయన రచనలను చదువుదాం. ఆయన ఆశయాలు తెలుసుకుందాం. మన ఉంచిన బాధ్యతలను ఎరుగుదాం. సంకుచిత భావానలకు పోకుండా చేయి చేయి కలిపి ఆయన ఆశయ సాధనకు కృషిచేద్దాం.....

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3.. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
Cell No. 9110795033

మా అకౌంట్ వివరాలు :

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

## ప్రత్తిపాడు నియోజకవర్గం మహిళా విభాగ అధ్యక్షులుగా జొన్నలగడ్డ.కుమారి



మార్చి 02 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) జొన్నలగడ్డ.కుమారి గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియ్నెజక వర్గం మహిళావిభాగ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్జీవో విభాగానికి స్టేట్ సెక్రెటరీ పిల్లి.రాజు , జొన్నలగడ్డ. కుమారిని మహిళావిభాగ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా జొన్నలగడ్డ.కుమారి, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా జొన్నలగడ్డ.కుమారిని సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. జొన్నలగడ్డ.కుమారి నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## రొంపిచర్ల మండలం యువజన విభాగం అధ్యక్షులుగా స్వర్ణ.శ్రీనివాసరావు



మార్చి 02 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) స్వర్ణ.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా రొంపిచర్ల మండలం యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్జీవో విభాగానికి స్టేట్ సెక్రెటరీ పిల్లి.రాజు , యువజన విభాగం అధ్యక్షులుగా స్వర్ణ.శ్రీనివాసరావు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా స్వర్ణ.శ్రీనివాసరావు, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా స్వర్ణ.శ్రీనివాసరావు ను సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. స్వర్ణ.శ్రీనివాసరావు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## రొంపిచర్ల మండలం (ఎన్జీవో) అధ్యక్షులుగా స్వర్ణ.శివన్నారాయణ



మార్చి 02 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) స్వర్ణ.శివన్నారాయణ గుంటూరు జిల్లా రొంపిచర్ల మండలం (ఎన్జీవో) అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్జీవో విభాగానికి స్టేట్ సెక్రెటరీ పిల్లి.రాజు , స్వర్ణ.శ్రీనివాసరావు ను (ఎన్జీవో)అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా స్వర్ణ.శివన్నారాయణ, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా స్వర్ణ.శివన్నారాయణ ను సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. స్వర్ణ.శివన్నారాయణ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## కడప పార్లమెంట్ సాఫ్ట్ వేర్ విభాగం అధ్యక్షులుగా "గొట్టేముక్కల విద్యా సాగర్"



మార్చి 02 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) కడప పార్లమెంట్ సాఫ్ట్ వేర్ విభాగం అధ్యక్షులుగా గొట్టేముక్కల విద్యా సాగర్ నియమితులయ్యారు. ఈ మేరకు కడప పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ జాకట విజయ్ శేఖర్, కడప పార్లమెంట్ సాఫ్ట్ వేర్ విభాగం అధ్యక్షులుగా గొట్టేముక్కల విద్యా సాగర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా అధ్యక్షులుగా గొట్టేముక్కల విద్యా సాగర్, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా గొట్టేముక్కల విద్యా సాగర్ ను సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు కొమ్మాలపాటి పుల్లయ్య నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## మోహన్ బాబు, విష్ణులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చెయ్యాలి : నాయి బ్రాహ్మణ సేవా సంఘం



ఆదోని(ప్రజాపాలన ప్రతినిధి) :తన దగ్గర దశాబ్ద కాలంగా నమ్మకంగా పనిచేస్తున్న హెయిర్ డ్రెస్సర్ నాగశ్రీనుపై అక్రమ కేసులు బనాయించిన సినీనటుడు మోహన్ బాబు, విష్ణులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు ఆదోని పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డేమాన్ గోపాల్ మాట్లాడుతూ బూతులు తిట్టడమే కాకుండా అక్రమ కేసులు బనాయించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.నాగ శ్రీను పై అక్రమ కేసులను ఎత్తివేసి,అతనికి ప్రాణరక్షణ కల్పించాలన్నారు.లేని పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్,పట్టణ ఉపాధ్యక్షుడు నాగరాజు, చిగిలి రవి పాల్గొన్నారు.

## హుక్కా సెంటర్‌పై పోలీసుల దాడులు

హైదరాబాద్: నగరంలోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో గల హుక్కా సెంటర్‌పై పోలీసులు దాడులు నిర్వహించారు. మణికొండలోని లక్ష్మీనగర్ కాలనీలో స్ట్రోక్స్ కేఫ్‌లో హుక్కా సెంటర్ నడుపుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు.హుక్కా సెంటర్‌లో పనిచేసే సిబ్బంది అనిల్ కుమార్, రాజు, సందీవ్ సాయికుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిర్వాహకుడు సుమన్ పరారీలో ఉన్నాడు. తొమ్మిది హుక్కా పాట్స్‌తో పాటు పలు రకాల హుక్కా సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ నెల 4వ తేది నుండి పోలీస్ క్రీడలు ప్రారంభం




హైదరాబాద్ : ఈ నెల 4వ తేది 6వ తేది వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ అండ్ మీట్ 2022 నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి ప్రకటించారు. నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు ఆటవిడుపుగా ప్రతి ఏడాది ఒకమారు నిర్వహించే వరంగల్ పోలీస్ క్రీడలను ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ కమిషనరేట్ పోలీసులకు క్రీడలను నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలియజేసారు. మూడు రోజుల పాటు జరిగే పోటీలు ఈ నెల నాల్గవ తేదిన హన్మకొండ లోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం నందు ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయి.ఈ క్రీడా పోటీల్లో వివిధ క్రీడాంశాల్లో డివిజనల్ వారిగా పోలీస్ అధికారులు సిబ్బంది పోటీ పడనున్నారు. ఈ క్రీడల్లో సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్ల పాటు, సిటి ఆర్మ్డ్ విభాగం, ట్రాఫిక్, సిసిఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, ఐటీ మరియు సైబర్ విభాగాలకు చెందిన పురుష, మహిళ పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ క్రీడా పోటీల్లో పాల్గొనున్నారు. ఈ క్రీడలకు ముగింపు వేడులకు అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాలా గుత్తా హజర్ కానున్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ క్రీడలకు సంబంధించి ఎర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని.ఈ పోటీల్లో పోలీస్ క్రీడాకారులు ఉత్సహం పాల్గొని ఈ క్రీడా పోటీలను విజయవంతం చ్టెయగలరని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 03, మార్చి 2022


## మోదీకి పుతిన్ ప్రేరణ కాగలరా?

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒకప్పుడు బహిరంగ సభల్లో ప్రసంగిస్తుంటే జనం కిక్కిరిసి కనిపించేవారు. ఆయన ప్రసంగాన్ని వినేందుకు లక్షలాది ప్రజలు ఉత్సుకతతో ఎదురు చూసేవారు. అయితే ఆదివారంనాడు మోదీ స్వంత పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలోని సంపూర్ణానంద్ సంస్కృత విశ్వవిద్యాలయ మైదానంలో జరిగిన బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతుండగానే కార్యకర్తలే లేచి వెళ్లిపోవడంతో వందలాది కుర్చీలు ఖాళీగా కనిపించాయి. బూత్‌స్థాయి కార్యకర్తలకు విజయ మంత్రాన్ని ఉపదేశించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి వారణాసిలోని 3361 బూత్‌ల నుంచి వచ్చిన కార్యకర్తలు మోదీ రాక కోసం కొన్నిగంటలు ఎదురుచూశారు. తీరా మోదీ వచ్చి ప్రసంగం మొదలుపెట్టిన 20 నిమిషాలకే వారు లేచి వెళ్లిపోవడం ప్రారంభించారు. మీరెందుకు వెళ్లిపోతున్నారు అని పార్టీ కార్యకర్తల్ని టీవీ విలేఖరులు అడిగితే వారు రకరకాల సమాధానాలు చెప్పారు. తాను నడుస్తూ మోదీ మాటలు వింటున్నానని ఒక కార్యకర్త చెబితే, ఆకలేసి వెళుతున్నానని మరొక కార్యకర్త చెప్పారు. తన కూతురుకు పరీక్ష ఉన్నందువల్ల వెళ్లాల్సి వచ్చిందని ఇంకొక కార్యకర్త తెలిపారు. వారణాసి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సంభావ్య ఓటమికి ఈ సభ సంకేతం అని చెప్పడానికి వీల్లేదు. జనం సభలకు రావడానికీ, ఓటింగ్‌లో పాల్గొనడానికీ సంబంధం ఉండదని పలు సందర్భాల్లో తేలింది. కాని మోదీ ప్రసంగం తన కార్యకర్తల్ని కూడా రంజింపలేకపోతున్నదని మాత్రం ఈ ఉదంతం ద్వారా స్పష్టమవుతోంది. ఒకే మాటలు, ఒకే హావభావాలు, ఒకే శైలి అస్తమానం ప్రజల్ని రంజింపచేయలేవు. అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లయినా ప్రతిపక్షాల్ని పదే పదే విమర్శించడం, ఎప్పుడో ప్రధానిగా ఉన్న జవహర్‌లాల్ నెహ్రూను తప్పుపట్టడం, జాతీయస్థాయిలో రెండుసార్లు ఓడిపోయి, ఉత్తరప్రదేశ్‌లో ఉనికిలో లేని కాంగ్రెస్ వారసత్వ పాలనను విమర్శించడం, అభివృద్ధి గురించి గణాంక వివరాలను వల్లె వేయడాన్ని వినడం ఒకసారి, రెండుసార్లు బాగానే ఉంటుంది కాని, ప్రతిసారీ అవే మాటలు మాట్లాడితే జనం చెవికెక్కవు. పైగా ఇటీవలి కాలంలో ప్రధానమంత్రి తనపై భౌతిక దాడి జరుగుతుందని చెప్పి జనం సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్‌లో తన వాహనం రైతుల నిరసనల వల్ల ఆగిపోయినా తాను ప్రాణాలతో బయటపడ్డానని వ్యాఖ్యానించారు. తాజాగా వారణాసిలో మరోసారి కాశీ విశ్వనాథుడికి ప్రార్ధనలు జరిపిన తర్వాత మాట్లాడుతూ కొందరు తాను చనిపోవాలని కోరుకుంటున్నారని అన్నారు. తాను మరణించేంతవరకు తాను కాశీని విడిచిపెట్టి వెళ్లనని, భక్తులకు సేవచేస్తూ మరణిస్తే అంతకంటే పుణ్యం ఏముంటుందని మోదీ ప్రశ్నించారు. ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా మాటిమాటికి బేలగా మాట్లాడడం ఆయన ధైర్యానికి ఏ మాత్రం సంకేతం కాదు. ప్రపంచంలో బలమైన నేతలెవరూ ఇలా మాట్లాడే అవకాశం లేదు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత ఇవాళ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ధైర్యసాహసాల గురించి మీడియాలో చర్చ ప్రారంభమైంది. ఇద్దరూ జాతీయ వాదులే. ఇద్దరి వేర్వేరు పంథాల జాతీయ వాదం వారిని సంఘర్షించేలా చేసింది. రష్యన్ సైన్యాలు ఉక్రెయిన్ నగరాలను చుట్టుముడుతున్న సమయంలో తాము రాజధాని కీవ్‌లోనే ఉంటామని, పలాయనం చిత్తగించే ప్రసక్తే లేదని జెలెన్ స్కీ, ఆయన సతీమణి ప్రకటించారు. రష్యన్ దాడులకు ఉక్రెయిన్‌లో చిన్న పిల్లలతో సహా వందలాది మంది మరణించారు. ఉక్రెయిన్ వ్యవహారాల్లో అంతర్జాతీయ స్థాయిలో నిపుణుడైన అలెగ్జాండర్ జె మొటైల్ అభివర్ణించిన లక్షణాల ప్రకారం పుతిన్ హయాంలో రష్యన్ రాజకీయ వ్యవస్థలో అధికార పార్టీ అత్యంత బలంగా మారింది. ఎన్నికల ఫలితాలను అధికార పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోగలదు. పార్లమెంట్ నామమాత్రంగానే ఉంటుంది. న్యాయవ్యవస్థ పాక్షికంగానే స్వతంత్రంగా పనిచేస్తుంది. అన్ని వ్యవస్థలపై బలమైన పట్టు ఉన్న నాయకుడు మార్కెట్ ఎకానమీలో బలమైన పెట్టుబడిదారులతో మిలాఖత్ అయి పనిచేస్తాడు. ప్రచారం చేయడానికి పెద్ద ఎత్తున వనరులు ఉంటాయి. ఎక్కడ హింసాకాండ అమలు చేయాలో ఎవరి గొంతునొక్కాలో అధికారవ్యవస్థకు స్పష్టంగా తెలుసు. జనం మద్దతు కోసం జాతీయ వాదాన్ని ఉపయోగించుకుని ఉక్రెయిన్ రష్యాలో భాగమే కాని వేరు కాదని దురాక్రమణకు పూనుకొనగల సత్తా పుతిన్‌కు ఉన్నది. మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా పుతిన్ లాగా జాతీయ వాదే అనడంలో సందేహం లేదు. పుతిన్ ఆధ్వర్యంలోని రష్యన్ వ్యవస్థ మాదిరి మోదీ ఆధ్వర్యంలో భారత్ వ్యవస్థ కూడా కొన్ని లక్షణాలను సమకూర్చుకుంది. అయితే మోదీ జాతీయవాదం ఎన్నికలకు, ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితమవుతుందా, అంతకు మించి ధైర్య సాహసాలేమైనా ఆయన ప్రదర్శిస్తారా అని ఉత్సుకతతో ఎదురు చూసే వారు లేకపోలేదు. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన మరుసటి రోజే వాట్సాప్ యూనివర్సిటీల్లో భారత్ ఆక్రమిత కశ్మీర్‌పై దాడి చేస్తుందని, సరిహద్దుల్లో చైనా దుస్సాహసాలను అరికడుతుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. అంతే కాదు ప్రపంచంలో బలమైన అగ్రనేతల్లో ఒకరైన నరేంద్రమోదీ రంగంలోకి దిగితే రష్యా- ఉక్రెయిన్ రాజీపడతాయని కూడా ప్రచారాలు ప్రారంభమయ్యాయి. శాంతికి దోహదం చేయమని జెలెన్ స్కీ కూడా మోదీకి ఫోన్ చేసి అభ్యర్థించారు. మోదీ పుతిన్‌తో కూడా మాట్లాడారు. కాని యుద్ధం తీవ్రమైందే కాని తగ్గుముఖం పట్టే అవకాశాలు కనిపించడం లేదు. రష్యన్ బాంబు దాడులకు విధ్వంసమవుతున్న ఉక్రెయిన్ నగరాల్లో చిక్కుకున్న భారతీయ విద్యార్థులను కాపాడడమే ఇప్పుడు మోదీ ప్రభుత్వానికి ఒక పెద్ద సవాల్‌గా మారింది. భవిష్యత్ సంగతి ఏమో కాని, ఉక్రెయిన్‌పై దాడి జరుగుతున్న సమయంలో మోదీ ఎన్నికల సభల్లో ఆ దాడిని ఉపయోగించే ప్రయత్నం మాత్రం చేశారు, ఉత్తరప్రదేశ్ లోని బహ్రెయిచ్‌లో ఆయన మాట్లాడుతూ ఉక్రెయిన్‌లో పరిణామాలను పరోక్షంగా ప్రస్తావించారు. 'భారతదేశం శక్తిమంతంగా ఉండాలా లేదా? ఒక టీచర్, పోలీసు అధికారి బలంగా పనిచేయాలా, లేక డీలాగా పనిచేయాలా?' అని ఆయన ప్రశ్నించారు. 'మీరు వేసే ప్రతి ఓటు భారత్‌ను శక్తిమంతంగా మారుస్తుంది' అని ఆయన అన్నారు. విచిత్రమేమిటంటే ఉక్రెయిన్ నుంచి భారతీయులను తరలించే కార్యక్రమానికి ఆపరేషన్ గంగా అని పేరుపెట్టారు. గంగానదికీ ఈ తరలింపునకు సంబంధం ఏమిటి? గంగానది ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువగా ప్రవహిస్తుంది కనుక ఆ పేరు పెడితే ఎన్నికల సమయంలో ఉపయోగపడుతుందని బిజెపి సర్కార్ అభిప్రాయం కావచ్చు. ఎన్నికల కోసం ఏమైనా చేయవచ్చు కాని భారత్ శక్తిమంతంగా మారడానికి, అగ్రరాజ్యాల్లో స్థానం సంపాదించుకోవడానికి ఇంకా చాలా దూరం ఉన్నది. అటు అమెరికాను, ఇటు రష్యాను వ్యతిరేకం చేసుకునే స్థితిలో మనం లేము. మొత్తం పశ్చిమ దేశాలన్నీ రష్యా ఘాతుకాల్ని విమర్శిస్తుంటే మనం పన్నెత్తు మాట అనలేని స్థితిలో ఉన్నాం. ట్రంప్ హయాంలో అమెరికాతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరిగిన మోదీ, క్వాడ్ కూటమిలో భాగమై చైనా దూకుడుకు కళ్లెం వేయగలమని భావించారు.

# ఉక్రెయిన్ ఉదంతం... ప్రపంచ ప్రజలకో గుణపాఠం



ఉక్రెయిన్ పై రష్యా స్పెషల్ మిలిటరీ ఆపరేషన్ జరువుతోంది. ఒళ్ళు గగుర్పొడిచే భయానక దృశ్యాలు మనకు కనబడుతున్నాయ్. కేవలం 48 గంటల్లోనే ప్రశాంతంగా ఉండే ఉక్రెయిన్ దేశం చిన్నాభిన్నమైపోయింది. ఆ దేశాధ్యక్షుడు జెలెన్ స్కీ ఎక్కడో బంకర్లో తలదాచుకుని ఉన్నాడనే వార్తలు వస్తున్నాయి. దేశాధ్యక్షుల పరిస్థితి దేవుడెరుగు. సాధారణ జనజీవనం మాత్రం అల్లకల్లోలమైపోయింది. జనం ప్రాణభయంతో పరాయి దేశాలకు చేరుకుంటున్నారు. ఇంతటి విధ్వంసానికి, వినాశనానికి, జన హననానికి ముమ్మాటికీ ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు జెలెన్ స్కీయే కారణం. ఇంతటి నష్టం జరుగుతుందని ఒక దేశాధ్యక్షుడిగా జెలెన్ స్కీకి తెలీదా? తన శక్తి సామర్థ్యాలేవిటో, తాను కయ్యానికి కాలు దువ్వుతున్న రష్యా శక్తిసామర్థ్యాలేవిటో ఆయనకు తెలీదా? తనపై తనకు అతి విశ్వాసమా? నాటో దేశాల మద్దతు లభిస్తుందన్న అత్యాశా? ఏది ఆయనను యుద్ధం దిశగా నడిపించి ఉంటుంది? నిజానికి ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు జెలెన్ స్కీ పక్కా రాజకీయవేత్త కాదు. ఆయన ఒక సినిమా నటుడు. అత్యంత ప్రజాదరణ కలిగిన ఒక కమెడియన్. ఒక దేశాన్ని పాలించడం అంటే సినిమాల్లో కామెడీ చేసినట్టు కాదు కదా? రాజకీయాలలో, దేశ పాలనలో, ప్రపంచ పరిస్థితుల్లో ఎన్నో విషయాలను అనుక్షణం గమనిస్తూ, బేరీజు వేసుకుంటూ, గతాన్ని పరిశీలించుకుంటూ, వర్తమానాన్ని విశ్లేషించుకుంటూ, భవిష్యత్తును అంచనా వేసుకుంటూ ముందుకు సాగాల్సి ఉంటుంది. ఎందరితోనో, ఎన్నో విధాలుగా డీల్ చేయాల్సి ఉంటుంది. అవగాహనా రాహిత్యమో, అతి విశ్వాసమో, వారిపై వల్లమాలిన అభిమానమో తెలీదుగానీ ఏమాత్రం పాలనానుభావం లేని సినీ పరిశ్రమకు చెందిన వారినే ఆయన తన సలహాదారులుగా, మంత్రివర్గ సభ్యులుగా పెట్టుకున్నారు. అందునా ఉక్రెయిన్, శక్తిమంతమైన ఈయూ, రష్యాల మధ్యన ఉన్నది. ఇరు పక్షాలతోనూ సయోధ్యతో మెలగడమే సరియైన విదేశాంగ విధానం. ఏ ఒక్క పక్షాన చేరినా రెండవ పక్షానికి విరోధులవుతాం కదా? ఇద్దరు బలవంతుల మధ్య ఒక బలహీనుడు ఇద్దరితో అణకువగా మసలుకుంటేనే కదా? లేకపోతే ఏదో ఒకనాడు ఎవరో ఒకరి చేతిలో తన్నులు తినక తప్పదు కదా? ఇది సహజమైన జీవన నియమమే కదా? మరి అంతటి దేశాధ్యక్షుడు ఇంత చిన్న లాజిక్ మిస్సయితే ఎలా? సరే పోనీ... ఎవరి బలాన్నో నమ్ముకుని ఈయన హద్దులు మరచి రంకెలు వేశాడనుకుందాం.... మరి వారెవరైనా ప్రత్యక్షంగా రంగంలోకి దిగారా? అండగా నిలిచి ఆదుకున్నారా? ఒక బలమైన వాడితో ప్రత్యక్ష వైరం పెట్టుకోవాలంటే అవతలి వాడు కూడాఎంతటి శక్తిమంతుడైనా ఎంతో కొంత ఆలోచిస్తాడు కదా? నిజానికి రష్యా వంటి శక్తివంతమైన దేశాన్ని ఢీకొట్టే స్థితిలో ప్రస్తుతం అమెరికా కూడా లేనట్టే. అమెరికా కూడా పైపైన పటాటోపం ప్రదర్శించడం మినహా ఎప్పుడూ ఎక్కడా తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించిన పాపాన పోలేదు. సద్దాం హుస్సేన్, బిన్ లాడెన్ వంటి వారి ఆచూకీ తెలుసుకుని వారిని మట్టుబెట్టడానికే అమెరికా ఎంతో సమయాన్ని, శక్తిసామర్థ్యాలను, ధనాన్ని వెచ్చించవలసి వచ్చింది. వియత్నాం, సిరియా, లిబియా, ఇరాక్ లలో పరిస్థితులు చక్కబెడతానంటూ వెళ్లి మరింత సంక్లిష్టం చేసొచ్చింది. ఇక ఆఫ్ఘనిస్థాన్లో అమెరికా చేసిన నిర్వాకం మనందరికీ తెలిసిందే. ఏడు సముద్రాలు ఈది ఏటి కాలువలో మునిగిన చందాన దశాబ్దాలపాటు ఆఫ్ఘనిస్థాన్లో తిష్ట వేసుకు కూర్చుని చివరికి ఆ తాలిబన్ల చేతికే ఆఫ్ఘన్ ను అప్పగించి వచ్చిన ఘన చరిత్ర అమెరికాది. అమెరికా ఇప్పుడు ఆర్థికంగా కూడా రష్యాను ఢీకొట్టే స్థితిలో లేదు. మరి అలాంటి అమెరికా తనకు యుద్ధంలో తోడుగా నిలుస్తుందని జెలెన్ స్కీ ఆశలు పెట్టుకుని ఉంటే... అంతకంటే అమాయకత్వం మరొకటి లేదనే చెప్పాలి. ఇప్పుడు అమెరికా అయుధాలందిస్తానన్నా ఉక్రెయిన్ అందుకునే స్థితిలో లేదే? అందుకోడానికి ఉక్రెయిన్ చేతిలో సైనికులే లేరే? ఉక్రెయిన్ ను నాటో దేశాల సరసన కూర్చుండబెడితే రష్యా దూకుడుగా స్పందిస్తుందని ఫ్రాన్స్, జర్మనీలతో సహా ఐక్యరాజ్యసమితిలోని దేశాలన్నీ ఆది నుంచి అమెరికాను హెచ్చరిస్తూనే ఉన్నాయ్. అయినా ఆ హెచ్చరికలన్నిటినీ తోసిరాజని అమెరికా ఉక్రెయిన్ ను నాటో అక్కున చేర్చే ప్రయత్నం చేసింది. అదే ఇప్పుడు ఇంతటి విధ్వంసానికి కారణం అయ్యింది. ఉదాహరణకు చైనా తన మిలిటరీ బేస్ ను అమెరికా పొరుగునున్న కెనడాలోనో, మెక్సికోలోనో పెడతానంటే అమెరికా సైతం ఆ దేశాలపైకి యుద్ధానికి వెళ్లకుండా ఉంటుందా? ఏ దేశానికైనా తమ దేశ భవిష్యత్తు, భద్రత, సంక్షేమమే కదా ప్రధానం? ఇప్పుడు రష్యా కూడా సరిగ్గా అదే చేసింది. తనకు గిట్టని దేశాలతో స్నేహం కొనసాగిస్తూ తనకు పక్కలో బల్లెంలా మారిన ఉక్రెయిన్ పై ఉక్కుపాదం మోపే ప్రయత్నం చేస్తోంది. అన్నిటికంటే ముఖ్యంగా ఇక్కడ ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు జెలెన్ స్కీ వ్యవహరించిన తీరే అత్యంత అవగాహనా రహితమైనది, బాధ్యతారహితమైనది, విచారకరమైనది. జెలెన్ స్కీ తలచుకుంటే.... యుద్ధం జరుగకుండా ఆపే అవకాశం ఆయనకు చివరి క్షణం వరకూ ఉండింది. చర్చలు జరిపే అవకాశం ఉండింది. కానీ ఆయన ఆ దిశగా ప్రయత్నమే చెయ్యలేదు. సినిమాల్లోలా హీరోయిజం ప్రదర్శించాలని, ప్రజలలో తనకున్న జనాకర్షణను మరింతగా ఇనుమడింపజేసుకోవాలని భావించాడో ఏమిటో తెలీదు. ఇంత చేస్తాం, అంత చేస్తాం, అంతు చూస్తాం అంటూ ప్రగల్భాలు పలికాడు. ఇప్పుడు రష్యాను ఏదో విధంగా చర్చలకు ఒప్పించాల్సిందిగా అందరినీ ప్రాధేయపడుతున్నాడు. ఈ జ్ఞానమేదో మొదటే ఉండుంటే ఇంత అనర్థం జరుగకపోను కదా? అది కూడా ఓసారి చర్చలకు సిద్ధమనీ, మరోసారి కాదనీ ఇలా మాటకోమాట మాట్లాడుతున్నారు. తెలివైన రాజకీయవేత్త ఎవరూ ఇలా ప్రవర్తించరు. ఈయూలోనో, రష్యాలోనో చేరే విషయమై మేం మరో పదేళ్ళ తర్వాతే నిర్ణయం తీసుకుంటామని చెప్పి సమస్యను ఓ దశాబ్దం పాటు వాయిదా వేసుండేవారు. అసలు విషయం ఏంటంటే..... ఇంతకముందు ఉన్న అధ్యక్షుడితో ఈ విషయంలోనే విభేదించి, ఈయూలో కలుద్దామనుకుంటున్న ప్రజల అభీష్టానికి విరుద్ధంగా అధ్యక్షుడు వ్యవహరిస్తున్నాడంటూ ప్రజలను రెచ్చగొట్టి, తాను వారి కలలను నిజం చేస్తానంటూ ఓ పిచ్చి హామీ ఇచ్చి ఈయన అధికారంలోకి వచ్చాడు. ఇప్పుడు ఆ హామీలను నిలబెట్టుకునే వెఱ్ఱి ప్రయత్నంలో ఇలా దేశాన్ని కష్టాల కొలిమిలోకి నెట్టేశాడు. ఇది ఆయన అపరిపక్వతకు నిదర్శనం. అయితే ఈ మొత్తం ఎపిసోడ్లో ఉక్రెయిన్ దేశ ప్రజలతో పాటుగా, ప్రపంచ దేశాల ప్రజలందరూ తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే.... దేశాన్ని నడిపించే నాయకులకు కావాల్సింది గ్లామరో, గ్రామరో, హ్యూమరో కాదు. తన దేశం పట్ల అపారమైన ప్రేమ, తన దేశ ప్రయోజనాల పట్ల రాజీ లేని తత్వం, ప్రపంచ పరిస్థితుల పట్ల అవగాహన. ఎవరితో ఎలా మెలిగితే తన దేశానికి ప్రయోజనమో తెలిసిన నేర్పు, ఓర్పు, పట్టువిడుపు ఉన్నవాడు, పరిస్థితులకు తగ్గట్టుగా జనాన్ని కన్విన్స్ చెయ్యగలిగినవాడే నిజమైన నాయకుడు అవగలుగుతాడు. వ్యక్తిగతమైన భేషజానికో, ప్రతిష్ఠకో ప్రాకులాడి దేశ రక్షణను, ప్రయోజనాలను ఫణంగా పెట్టేవాడు కాదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సంయమనం కోల్పోకుండా తన దేశ హితమే పరమార్థంగా పనిచేసేవాడు, ఎక్కడ నెగ్గాలో.... ఎక్కడ తగ్గాలో తెలిసిన నాయకుడు మాత్రమే ఏ దేశాన్నైనా ప్రగతి పథంలో నడుపగలుగుతాడు. ప్రజలు కూడా సినీ, క్రీడా గ్లామర్ కో, కులానికో, వర్గానికో, ప్రాంతానికో, భాషకో, మతానికో ప్రాధాన్యం ఇవ్వక దేశ హితమే పరమ లక్ష్యంగా భావించి, ఆలోచించి తమ నేతను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం సఫలమవుతుంది.

# మనిషికి విఘాతం

దేవరకొండ తిలక్ రాసిన 'నల్లజర్ల రోడ్డు' చదవాలి. అందులో దట్టమైన అడవి మధ్యన కారు చెడిపోయి ఆగిపోతే కారు దిగిన నవ యువకుణ్ణి విషసర్పం కాటు వేస్తుంది. అర్ధరాత్రి. ప్రాణాపాయం. సాయం చేసే మనిషి కనిపిస్తే ఆస్తి రాసిమ్మన్నా సరే! కారులోని మనుషులు వెర్రెత్తి చూస్తుండగా ఒక ముసలివాడు తన మనవరాలితో వస్తాడు. గుడిసెలో విరుగుడు మందు లేకపోతే అంత రాత్రీ అడవిలోకి మనవరాలిని పంపి తెప్పిస్తాడు. ప్రాణం నిలబెడతాడు. అతని కోసం ఏమైనా చేస్తాం అంటారు కృతజ్ఞతతో కారులోని మనుషులు. తెల్లవారుతుంది. ఇప్పుడు ముసలివాడిని పాము కాటేస్తుంది. మనవరాలు కారు మనుషులతో తాతను పట్నం తీసుకెళ్ల మంటుంది. కానీ కారు మనుషులకు అర్జెంటు వ్యవహారం మీద వెళ్లాల్సి ఉంటుంది. గత రాత్రి వాళ్లు ఆ ముసలివాడి వల్లే బతికారు. కానీ ఈ ఉదయం ముసలివాణ్ణి వాడి ఖర్మానికి వదిలి బయలు దేరారు. మనిషితనానికి విఘాతం కలిగించే మనుషులు వీరు. మధురాంతకం మహేంద్ర రాసిన 'అతడి పేరు మనిషి' కథ చదవాలి. అందులో కారు చెడి పోయిన వాన సాయంత్రం దానిని డ్రైవ్ చేస్తూ ఒంటరిగా రోడ్డు మీద చిక్కుబడిపోయిన యువతిని ఒక పల్లె యువకుడు ఆదుకుంటాడు. గుడిసెకు తీసుకెళ్లి పొడి బట్టలు ఇస్తాడు. అన్నం పెడతాడు. రాత్రంతా ఆమెకు రక్షణగా ఉండి మరుసటి ఉదయం భద్రంగా పంపిస్తాడు. ఆమె తన లాకెట్‌ను మర్చిపోతే వెతుక్కుంటూ వెళ్లి ఇవ్వబోతే ఆ యువతి ఇంటి మనుషులు థ్యాంక్స్ చెప్పి 'భోజనం చేసి వెళ్లమని' బయట వరండాలో సరిగ్గా కుక్క ఎక్కడ తింటుందో అక్కడ పెట్టబోతారు. యువతి దుఃఖంతో వణికిపోతుంది మనిషితనానికి విఘాతం కలిగించే అలాంటి మనుషులను చూసి! అల్లం శేషగిరిరావు 'వఱడు' కథ భలే పాఠం. దేశానికి కొత్తగా రైల్వే లైన్లు వేస్తున్న రోజులు. అడవిలో క్యాంప్. రిటైర్ అయిన వృద్ధ గుమస్తా ఇంజనీరుగారిని బతిమిలాడి కుటుంబ అవసరాల రీత్యా పని చేస్తూ ఉంటాడు. అతడి కూతురు నిండు గర్భిణి. ఇంకా చాలా ఖర్చులే ఉన్నాయి. ఆ ఒత్తిడిలో ఆ వృద్ధ గుమస్తా ఏదో పని సరిగా చేయకపోతే ఇంజనీరు గారు ఫైలు ముఖాన కొడతారు. అది చూసి జీపు డ్రైవరు చిన్నయ్యకు కోపం వస్తుంది. వయసులో పెద్దవాడైన గుమస్తా మీద చిన్నవాడివైన నువ్వు ఫైలు కొడతావా అని నిరసన వ్యక్తం చేస్తాడు. ఎందుకు చేస్తాడు? వృద్ధ గుమస్తా మర్యాద కాపాడటానికి! కానీ వృద్ధ గుమస్తా ఇంజనీరు గారికి కోపం రాకుండా చూసుకుంటాడు. 'తల్లి వంటి ఇంజనీరుగారు ఒక దెబ్బ కొట్టడం తప్పా' అని ఎదురు చిన్నయ్యనే అడుగుతాడు. చిన్నయ్య ఇప్పుడు అపరాధి అవుతాడు. ఇంజనీరు గారి అహానికి ఆ చిన్నయ్య డ్రైవర్ ఉద్యోగం ఊడిపోతుంది. అడవిలో వఱడు (హైనా) నేరుగా తాను వేటాడి బతకదు. పులికి ఎరను చూపి అది తినగా మిగిలిన దాన్ని తింటుంది. వృద్ధ గుమస్తా చేసింది అదే. డ్రైవర్ చిన్నయ్యను ఎరగా వేయడం. మనిషితనానికి విఘాతి ఆ గుమస్తా. అనాదిగా మనిషి మనిషితనానికి విఘాతం పుట్టిస్తూనే ఉన్నాడు. మనిషిగా ఉండటానికి నిరాకరిస్తూనే ఉన్నాడు. అతడికి ఆధిపత్యం కావాలి. స్వార్థం కావాలి. 'తనే' కావాలి. అందుకై ప్రాంతం తనది అంటాడు. కులం తనది అంటాడు. మతం తనది అంటాడు. సరిహద్దు తనది అంటాడు. సరిహద్దుకు అవతల ఉన్నదీ తనదే అంటాడు. అతడు వెన్నుపోటు పొడుస్తాడు. విశ్వాస ఘాతుకం చేస్తాడు. విద్వేషాన్ని ప్రజ్వరిల్లజేస్తాడు. హింసను ప్రేరేపిస్తాడు. ఎదుటివాడి రక్తాన్ని ఆశిస్తాడు. యుద్ధాన్ని ఆజ్ఞాపిస్తాడు. మనిషిగా ఉండటం ఎంతో సులువు అని గ్రహించక అందుకు విరుద్ధమైన అతి కష్టమైన పనులన్నీ చేస్తాడు. అప్పుడు సందేహం వస్తుంది మనిషిని నమ్మొచ్చా అని! ఏ మనిషినీ నమ్మకూడదు అని! అల్లాంటి సమయాలలోనే ఎవరో ఒక మనిషి మనిషితనానికి పెద్ద ఉదాహరణగా నిలుస్తాడు. ఓ.హెన్రీ 'లాస్ట్ లీఫ్' గుర్తుంది కదా! న్యూమోనియా సోకిన అమ్మాయి తన కిటికీలో నుంచి చూస్తున్న తీగకు ఆకులు రాలుతూ ఉంటే చివరి ఆకు రాలిన రోజు తాను మరణిస్తానని గట్టిగా నమ్ముతుంది.

అన్ని ఆకులూ రాలుతాయి. చివరి ఆకు తప్ప.

ఆమె బతుకుతుంది. కానీ గోడ మీద రాలని ఆకును చిత్రించిన వృద్ధ చిత్రకారుడు అందుకై రాత్రంతా మంచులో తడిసి అదే న్యూమోనియాతో మరణిస్తాడు. ఆ వృద్ధ చిత్రకారుడు ఎవడో? ఎవడైతే ఏమిటి, మనిషి! రోజులు అట్టే బాగోలేవు. ఇరుగింటి వారికి పొరుగింటిపై అక్కసు, బంధువులకు బంధువులతో పొసగనితనం, అన్నాచెల్లెళ్ల అక్కాతమ్ముళ్ల మధ్య విఘాతం, ఆఫీసుల్లో సాటి కొలీగ్స్‌పై కక్ష, సమూహాలకు సమూహాలతో వైరం, మతాలకూ మతాలకూ చిచ్చు, దేశాల మధ్య వైరం... ఇంతా చేసి ఇదంతా మనిషి మనిషితనానికి తెస్తున్న విఘాతం. మూడు పూట్లా తిండి, ఒక పూట విసర్జనాన్ని దాటలేకపోయిన మనిషి సాటి మనిషిని బాధించి, సాధించి బావుకునేది ఏమిటి? ఆస్తి, ఎల్లలు పెంచుకోగలడు కానీ కడుపులోని పెద్ద ప్రేవు, చిన్నప్రేవు పరిమాణాన్ని పెంచగలడా? వేళ్ళు ముదిరి పునాదులకే ప్రమాదం వచ్చినప్పుడు చెట్టును కొట్టేయక తప్పదు. మనిషి తనానికి విఘాతంగా మనిషి మారినప్పుడు ఆ మనిషికి గట్టిగా బుద్ధి చెప్పక తప్పదు. చరిత్ర అంతా ఓడిన చెడ్డ మనుషులు, గెలిచిన మంచి మనుషులే! మనిషిపై మనిషికి నమ్మకం మిగిల్చినవాళ్లే! లేకుంటే ఇంతకాలం మనిషి బతకగలిగేవాడా సాటి మనిషిని తోడు చేసుకోక.

## పరమశివుని అనుగ్రహంతో ప్రజలందరు క్షేమంగా ఉండాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 04 మార్చి ప్రజాపాలన : పరమేశ్వరుని కృపతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆకాంక్షించారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామ సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి ఆధ్వర్యంలో పరమేశ్వరుని గుట్ట పై పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవానికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామి వార్లను దర్శించుకొని పట్టువస్త్రాలు సమర్పించారు. మానవ కళ్యాణానికి ఆధ్యాత్మిక చింతన అంత్యంతావశ్యకమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానవులకు మేలు చేకూరుతుందని వివరించారు. మానవులందరు శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లేందుకు పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం ఉపయుక్తం అగునని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



రాయికల్ , మార్చి 02 (ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మండలం లోని కొత్తపేట గ్రామం లో శ్రీ రాజరాజేశ్వర స్వామిని మహాశివరాత్రి పర్వదినాన ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామ సర్పంచి బత్తిని రాజేశం ,వడ్డెర కాలని సర్పంచ మన్నే గుండ్ల వెంకమ్మ నరసయ్య ఎంపీటీసీలు మందుల శ్రీనివాస్ ,ఆలయ ఈవో విక్రమ్ గౌడ్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండపల్లి రవీందర్ రావు, కాంగ్రెస్ నాయకుడు చింతలపల్లి గంగారెడ్డి ఆలయ చైర్మన్ దొన కంటి ప్రవీణ్ ,ఉప సర్పంచ్ కాటిపె లి రాజశేఖర్ రెడ్డి , సహకార సంఘం చైర్మన్ కొల్లూరు వేణు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా తెలంగాణ ఉద్యమకారుడు మహేందర్ రెడ్డి వర్ధంతి

**రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**



వికారాబాద్ బ్యూరో 02 మార్చి ప్రజాపాలన : తెలంగాణ ఉద్యమ అమరుడు క్రి.శే. దవల్గారి మహేందర్ రెడ్డి వర్ధంతి ని ఘనంగా నిర్వహించామని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వస్థలం నవాబుపేట్ మండలం తిమ్మారెడ్డి పల్లి గేటు దగ్గర ఉన్న మహేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మహేందర్ రెడ్డి పాత్ర చాలా కీలకమైనదని ఉద్యమ సమయంలో పోలీసుల లాఠీ దెబ్బలు తిని, జైలు జీవితం అనుభవించి తెలంగాణ రాష్ట్ర సాధనే తన ఏకైక లక్ష్యంగా ఉద్యమంలో ముందుండి పోరాడిన వ్యక్తిగా మహేందర్ రెడ్డి స్థానం సంపాదించాడని ఎక్కడ తెలంగాణ ఉద్యమం చేసిన అక్కడ ముందుండి పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించే వారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన మరణించి ఆరు సంవత్సరాలు గడిచిన ఆయన ఉద్యమ జ్ఞాపకాలు ఎప్పటికీ మమ్మల్ని నెమరువేస్తూ ఉంటాయని తెలిపారు. మహేందర్ రెడ్డి మరణం తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని , మహేందర్ రెడ్డి కుటుంబానికి ధైర్యని ఇవ్వాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ బైండ్ల విజయ్ కుమార్ గారు, నవాబుపేట్ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ కందాడ

## సంగారెడ్డి జిల్లాకు 390 కోట్ల నిధులు విడుదల: హరీష్‌రావు

సంగారెడ్డి: ఇటీవల సీఎం కేసీఆర్ సంగారెడ్డి పర్యటనకు వచ్చినప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం జిల్లాకు 390 కోట్ల నిధులను విడుదల చేశారని మంత్రి హరీష్‌రావు తెలిపారు. పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఈ నిధులను ప్రజల అత్యంత అవసరమైన పనులకు ఉపయోగించే విధంగా ప్రతిపాదనలు రూపొందించే విధంగా ఎమ్మెల్యేలు చొరవ చూపాలని ఆయన కోరారు. మన ఊరు–మన బడి ఒక అద్భుతమైన పథకమన్నారు. దీనిని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని పాఠశాలలో ప్రారంభించాలని కేసీఆర్ సంకల్పించారని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరిస్తే పేద పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో చదివే అవకాశం కలుగుతుందన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్ని తీర్చిదిద్దటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ ముఖ్యం..:కొడిమ్యాల ఎస్సై కె.వెంకట్ రావు




కొడిమ్యాల, మార్చి 02 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో కొడిమ్యాల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె. వెంకట్ రావు ను బుధవారం రోజు కొందరు విలేఖరులు మర్యాద పూర్వకంగా కలిశారు. కొడిమ్యాల కు చెందిన సైకాలజిస్ట్ నాంపెల్లి మల్లేశం సైకాలజిస్ట్ ల 2022 డైరీ ని ఎస్సై వెంకట్ రావు కు అంద జేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎస్సై వెంకట్ రావు మాట్లాడుతూ కోవిడ్ నియంత్రణలో ఉన్నప్పటికీ పోలీసులకు ప్రజలు సహకరించాలని ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరించాలని భౌతిక దూరం పాటించి, కోవిడ్ నిబంధనలు పాటించాలని తెలిపారు.. వ్యాపారస్తులు గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వ్యాపారవేత్తలకు సూచించారు. మోటార్ చట్టాన్ని అనుసరించి త్రిబుల్ డ్రైవింగ్ హెల్మెట్ లేని ప్రయాణం మద్యపానము సేవించి వాహనాన్ని నడపడం స్పీడ్ డ్రైవింగ్ మొదలగు వాటిపై కఠినంగా వ్యవహరిస్తామని అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు భూమి విషయంలో తగాదాలు ఉంటే పోలీస్ స్టేషన్ కు రాకూడదని కోర్టులో తేల్చుకోవాలని ప్రజలకు తెలిపారు సీసీ కెమెరాలు లేని మండలాల చివరి గ్రామాలలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఒక్కొక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని సీసీ కెమెరాలు నేరాలు నియంత్రించడంలో చాలా ఉపయోగపడతాయని తెలిపారు మండలంలోని ప్రజలను ప్రశాంతంగా నుంచి శాంతిభద్రతల పరిరక్షణ కోసమే విధులు నిర్వహిస్తామని ఈ విషయాలను అర్థం చేసుకొని ప్రజలు మాకు సహకరించాల్సిందిగా కోరారు. త్వరలోనే పూర్తి స్థాయి లో ప్రెస్ మీటింగ్ నిర్వహిస్తామని ఎస్సై వెంకట్ రావు తెలిపారు.

## శివాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం



ఇబ్రహీంపట్నం మార్చి 2ప్రజాపాలన ప్రతినిధి :మహాశివరాత్రి పురస్కరించుకొని ఉపవాసం ఉన్న భక్తులకు బుధవారం రోజున ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ నాయిని సత్యనారాయణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తూ ఆ భగవంతుని ఆశీర్వాద ఉన్నందువలన



ఇలాంటివి కార్యక్రమాలు చేపట్టాను ఈ కార్యక్రమంలో బిజెపి నియోజవర్గ ఇన్చార్జి కొత్త అశోక్ గౌడ్, కౌన్సిలర్ ముత్యాల భాస్కర్, కౌన్సిలర్ నల్లబొలు మమత శ్రీనివాస్ రెడ్డి, ఆదిభట్ల కౌన్సిలర్ పొట్టి ఐలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు దండే%శీ% శ్రీశైలం, మల్లేష్ యాదవ్, భాస్కర్ గౌడ్, సురముని సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

## పీరంపల్లిలో బుగ్గరామేశ్వర రథోత్సవం

**పీరంపల్లి సర్పంచ్ జయమ్మ నరేందర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 02 మార్చి ప్రజాపాలన : కన్నుల పండువగా బుగ్గ రామేశ్వర కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది. పార్వతీపరమేశ్వరుల కళ్యాణంలో అశోక్ రెడ్డి దంపతులు నిర్వహించారు. వికారాబాద్ మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో బుగ్గరామేశ్వరుడి కల్యాణం అంగరంగ వైభవంగా సాగిందని గ్రామ సర్పంచ్ జయమ్మనరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్వామివారికి కల్యాణం కన్నుల పండువగా సాగింది. స్వామివారి కల్యాణం వేదపండితుల చేత వేదమంత్రాల నడుమ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయమ్మనరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించామన్నారు. దేవుడి కృపకు ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని తెలిపారు. దైవభక్తితో స్వామి వారిని పూజిస్తే సకల సంపదలు కలుగుతాయన్నారు. అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామి వారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజలో ఉప సర్పంచ్ శివారెడ్డి,గ్రామస్తులు సురేందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్‌ది నిరంకుశ పాలన

### రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాడు

### మహిళ గవర్నర్ ను అవమానప రుస్తున్నాడు

### కేసిఆర్ వైఖరిని బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్



జన్నారం రూరల్, మార్చి02, ప్రజాపాలన: ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ లను నిర్వీర్యం చేస్తూ నిరంకుష పాలన కొనసాగిస్తున్నాడని బారతీయ. జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ విమర్శించారు. మంగళవారం మండలం లోని తపాల్ పూర్ గ్రామంలో నిర్వహించిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆకాంక్ష అడుగంటి పోయిందని అన్నారు. ముఖ్యమంత్రి కి భారత రాజ్యాంగం పట్ల విశ్వసనీయత లేదని కల్వకుంట్ల రాజ్యాంగాన్ని రాసుకోవారని చూస్తున్నాడని విమర్శించారు. అందుకే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని మీడియా సమావేశంలో చెప్పిన కేసీఆర్ ఇప్పుడు బడ్జెట్ సమావేశాల లో గవర్నర్ ప్రసంగాన్ని తొలగించాడని అన్నారు. మార్చ్ 7 నుండి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆనవాయితీ గా వస్తున్న గవర్నర్ ప్రసంగాన్ని చేర్చకపోవడం గవర్నర్ వ్యవస్థను అవమానపరచడమే అని అన్నారు. మహిళా గవర్నర్ ను అవమానించేలా వ్యవహారిస్తున్న కేసీఆర్ , మహిళల పట్ల ఉన్న ఆయన వైఖరి ని సూచిస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ఇన్చార్జి తమ్ముడి శ్రీనివాస్, మండలాధ్యక్షుడు గోలి చందు, రోటి గూడ ఎంపిటిసి కొంత శంకరయ్య పొన్కల్ ఎంపిటిసి హరిణి మధుసూదన రావు, జక్కుల సురేష్, బూత్ కమిటీ అధ్యక్షులు రాంపూర్ ఎంపిటిసి దర్శనాల వెంకటస్వామి, కొమురయ్య, బండి రాజన్న, నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ చాలన్ల చెల్లింపుపై రాయితీని సద్వినియోగం చేసుకోవాలి



మంచిర్యాల టౌన్,మార్చి02,ప్రజాపాలన: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ చాలన్ల చెల్లింపుపై కల్పించిన భారీ రాయితీ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ సిఐ నరేష్ కుమార్ సూచించారు. ఈ చాలాన్ వెబ్ సైట్ లోకి వెళ్లి వాహనం నంబర్ నమోదు చేస్తే పెండింగ్ జరిమానా వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. వాహదారులు త్వరగా జరిమానాలు చెల్లించి ట్రాఫిక్ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

## ఓ పిట్ట కథ షాట్ ఫిల్మ్ టీజర్ ను విడుదల చేసిన డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్..





పాలేరు మార్చి 2 ప్రజాపాలన ప్రతినిధి :జీళ్ళచేరువు గ్రామానికి చెందిన చింతలపాటి శ్రీకాంత్ హీరో గా ఓ పిట్ట కథ షాట్ ఫిల్మ్ లో నటించారు. దివ్య హీరోయిన్ గా, డైరెక్టర్ ఐతగాని వెంకటేష్,కెమెరామెన్ గా మహేష్, మస్తాన్, వెంకటేష్ సహాయకులు గా తరుణ్, నరేష్ మున్నా, ఐతగాని గోపాలకృష్ణ. ఈ టీజర్ ను ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్, ఖమ్మం జిల్లా టి అర్ యస్ నాయకులు ఇంటూరి శేఖర్,జీళ్ళచేరువు సర్పంచ్ కొండ సత్యం, ఎంపీటీసీ అంబాల ఉమ శ్రీనివాస్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం మార్చ్ తేది 2 ప్రజాపాలన ప్రతినిధి :భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బడుగు బలహీన ఆశాజ్యోతి పిలవగానే పలికే నాయకుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారి జన్మదిన వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు. ఇబ్రహీంపట్నం మండలం పార్టీ మాజీ మండల అధ్యక్షులు గంగనమోని సతీష్ ముదిరాజ్ ,పోచారం ఉపసర్పంచ్ భగీరథ , గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు రమేష్ కురుమ ,బుట్టి మహేందర్ ముదిరాజ్ ,ఉడుగుల కర్ణాకర్ గౌడ్ ,అంకర్ల సతీష్ ముదిరాజ్, మహేష్ ,భారత్ గౌడ్, టి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## దయార్ద్ర హృదయుల సాయం ఎందరికో ఉపయోగం



మధిర మార్చి 2 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు లంక కొండ ఆధ్వర్యంలో టీవీ ఎం స్కూల్లోదానం చేయాలి అనే మనసు ఉంటే చాలు ఏదో ఒక విధంగా ఎదుటివారికి సహాయ పడటం మహాద్యేయంగా భావించమన్నారు మన పెద్ద లు. మన ఇంటిలో అదనపు దుస్తులు మరొకరికి ఉపయోగం అంటూ మహాత్మగాంధీ పాత దుస్తులు కేంద్రం, ఆజాద్ రోడ్ లో ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్య నడుపుతూ ఉండగా ఈ రోజు పలువురు దాతలు కొండయ్య కు టీవీ ఎం స్కూల్ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాస రావు తన ఇంట్లో ఉన్న ఎక్కువ బట్టలను కొండయ్యకు అందజేసినారు. ఈ బట్టలను భద్రాచలం ప్రాంతం గోత్తి కోయల కుటుంబాలకు ఒక సేవకుడు ద్వారా కొండయ్య పంపిస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో మేడేపల్లి సాయిరోహన్ వాలంటీర్లు అంజి,గోపి, బాబు శ్యామ్, పండు పాల్గొన్నారు.

## మహా అన్నదానం ప్రారంభించిన కందాల..



పాలేరు మార్చి 2 ప్రజాపాలన ప్రతినిధి :మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రియతమ శాసన సభ్యులు శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి రమ్య, గ్రామ సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ శ్రీమతి విజయలక్ష్మి , మండల పరిషత్ సభ్యులు లక్ష్మయ్య, సి డి సి చైర్మన్ లీలా ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, గ్రామ పెద్దలు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# రైతాంగ సమస్యల పరిష్కారానికై మహా పాదయాత్రను విజయవంతం చేయండి

జగిత్యాల, మార్చి 2( ప్రజాపాలన ప్రతినిధి): రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీ నుండి ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ నుండి నిజామాబాద్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు పన్నాల తిరుపతిరెడ్డి, చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డిలు విజ్ఞప్తి చేశారు. జగిత్యాలలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం నాడు జగిత్యాలకు చెందిన జర్నలిస్ట్ చిట్ల సుధీర్, మేడిపల్లికి చెందిన జర్నలిస్ట్ బండ్ల సురేష్ ల మృతికి రైతు ఐక్యవేదిక నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని, ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పసుపు పంటకు 15 వేల రూపాయల మద్దతు ధరను ప్రకటించి కనీస మద్దతు ధర (




ఎం ఎస్ పి ) జాబితాలో చేర్చాలని, ఎర్ర జొన్నలకు క్వింటాలుకు 4500 రూపాయల మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీని అమలు చేయాలని, యాసంగిలో మొక్కజొన్న, వరి ధాన్యం, పప్పు దినుసులను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 3వ తేదీ గురువారం నుండి ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ నుండి ప్రారంభించి నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు పాదయాత్రను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సిడిసి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు గురిజెల రాజారెడ్డి, శేర్ నర్సారెడ్డి, కాటిపల్లి నాగేశ్వర్ రెడ్డి, బందెల మల్లయ్య, వేముల కరుణాకర్ రెడ్డి, క్యాతం సాయి రెడ్డి, వామన్ రెడ్డి, కోల నారాయణ, విక్రమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

## నాగులపేట గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఆత్మీయ సన్మానం



కోరుట్ల,మార్చ్ 02 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి కి యూత్ ఫర్ ఆంటీ కరెప్షన్ హైదరాబాద్ సంస్థ నిజాయితీ సర్పంచులకు ఆత్మీయ సత్కారం పేరుతో కార్యక్రమాలు చేస్తూ కోరుట్ల మండలం ఉత్తమ సర్పంచుగా ఎంపికై సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ గారి చేతుల మీదుగా అవార్డు రావడం పట్ల క్యాంప్ కార్యాలయంలో ఎంపీపీ తోట నారాయణ మరియు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటి వెంకట్రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట నారాయణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నాగులపేట సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి నిజాయితీగా నిబద్ధతతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుండి నడపటంతో పాటు యువతను గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్,కోరుట్ల మండల టీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ పవన్, మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ తాళ్ళూరి వెంకటేశ్వర్లును పరామర్శించిన కందాల.విజయమ్మ



పాలేరు మార్చి 2 ప్రజాపాలన ప్రతినిధి :ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురై హైదరాబాద్ లో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కేశవాపురం గ్రామ సర్పంచ్ తాళ్ళూరి వెంకటేశ్వర్లు ని ఈరోజు పరామర్శించిన పాలేరు యం యల్ ఏ కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ ,కుసుమంచి జడ్పీటీసీ ఇంటూరి బేబీ

## ఎర్రవల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ నిఖిల





వికారాబాద్ బ్యూరో 02 మార్చి ప్రజాపాలన : ఎర్రవల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ నిఖిల పిలుపునిచ్చారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో కెపిఎఫ్ ( కృష్ణ ప్రసాద్ ఫౌండేషన్ ) ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మల్లమ్మ హనుమంతు సమక్షంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి కృష్ణప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్, నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల విద్యాభ్యాసం అర్ధాంతరంగా ఆగిపోకుండా 36 సైకిళ్ళను పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కెపిఎఫ్ వ్యవస్థాపకుడు విశ్రాంత ఐపిఎస్ అధికారి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, నైపుణ్యం, లైవ్లీహుడ్ ప్రధాన నాలుగు లక్ష్యాలను సాధించేందుకు కెపిఎఫ్ ను స్థాపించామని పేర్కొన్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన ఎర్రవల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నామని వివరించారు. పాఠశాల అభివృద్ధికి డ్యూయల్ బెంచీలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎర్రవల్లి గ్రామానికి సమీపంలో ఉన్న చెంచుపల్లిని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. బాలబాలికలకు, యువతకు, మహిళలకు పనులలో నైపుణ్య శిక్షణను అందిస్తే స్వయం ఆర్థికాభివృద్ధి చెందుతారని ఆకాంక్షించారు. దేశంలో పూర్తిగా వెనుక బడిన 12 జిల్లాలను దత్తత తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ క్రిష్ణన్, ఎంపిడిఓ సత్తయ్య, మాజీ సర్పంచ్ సుభాన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రాంచందర్, రవీందర్, రామేశ్వర్, నర్సిములు, తులసీదాసు, హనుమంతు, లక్ష్మయ్య, భీమయ్య వార్డు మెంబర్లు తుల్జారాం లక్ష్మి మహిళ సంఘం అధ్యక్షురాలు, ప్రధానోపాధ్యాయులు నీల్యా గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వర స్వామివారికి అన్నపూజ...



సారంగాపూర్, మార్చి 02 (ప్రజాపాలన ప్రతినిధి ): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో జాతరలో భాగంగా బుధవారం రోజున మధ్యాహ్నం పారణ అనంతరం స్వామివారికి అన్నపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోలా జమునశ్రీనివాస్ ఈవో కాంతారెడ్డి ఇన్స్పెక్టర్ రంగు రాంకిషన్ వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న ఆకుల జమున ధర్మకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## దాచేపల్లి ఫణి కుమార్ ఆర్థికసహకారంతో భక్తులకు అన్నప్రసాదం



మధిర మార్చి 2 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక మెయిన్ రోడ్డు నందు శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయం ముందుగా పూజలు చేసి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు మహా అన్నదాన కార్యక్రమాన్ని "మహా శివరాత్రి మహోత్సవాల" రెండో రోజు విచ్చేస్తున్న భక్తులకు మండల ఆర్యవైశ్య అధ్యక్షులు శ్రీ దాచేపల్లి ముత్యాలు కుమారుడు ఫణి కుమార్, సునీత, సుస్మిత ,వైష్ణవ్ రాజ్,%ఖూూ%, కుటుంబ ఆర్థిక సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా దాచేపల్లి ముత్యాలు మాట్లాడుతూ ఈ మహాశివరాత్రి సందర్భంగా విచ్చేస్తున్న భక్తులకు "అన్నప్రసాద వితరణ" నా చేత చేయించడం భక్తులందరికీ ఆ ఈశ్వరుడు దీవెనలు ఉండాలని ఈ అన్నదానం చేయడం వల్ల ఆ ఈశ్వరుడు దీవెనలుఉంటాయని వారు తెలిపారుఆ విధాత నాకు కల్పించిన ఈ సదవకాశం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేశారని దాతలు తెలిపారు ఈ సేవా కార్యక్రమంలో పెద్దలు ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు, పల్లపోతు ప్రసాదరావు, వనమా సూరి, దాచేపల్లి మురళీకృష్ణ, కోమటిడి శ్రీనివాసరావు,మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, కపిలవాయి జగన్ మోహన్ రావు కొప్పురావూరి రాము యోగేశ్వరరావు వేములపల్లి మల్లికార్జునరావు, జంగా శ్రీనివాస్ రెడ్డి, దోసపాటి వెంకట నాగ సోమేశ్వర రావు, దొడ్డ శ్రీనివాసరావు, నంబూరి రాము, నంబూరి మురళి, జల్లా రాధాకృష్ణ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల రథోత్సవం



రాయికల్ ,మార్చి 03( ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ పట్టణంలో గుడి కోట శ్రీ చెన్నకేశవ నాథ ఆలయంలో మహాశివరాత్రి పర్వదినంలో భాగంగా రెండవ రోజున బుధవార ము న దేవాది దేవుడైన శివుడికి ఆలయ అర్చకులు సతీష్ శర్మ, సత్యనారాయణ శర్మ వేద మంత్రాలతో రుద్రాభిషేకం చేశారు. అనంతరం శివపార్వతులను రథంపై ఆశీనులను చేసి, ఊరేగించారు .తదుపరి ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు ,మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి ,పట్టణ వార్డు కౌన్సిలర్లు , ఆలయ కమిటీ సభ్యులు తుమ్మల సదాశివ్ సుంకే శంకర్ ,మోర రామ్మూర్తి ,తొపారపు ఆశన్న ,నాగులపల్లి చిన్న గంగారెడ్డి , గంగాధర్ నాగరాజు ,భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ దేశం పై రష్యా అధర్మ యుద్ధాన్ని ఆపాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన..




పాలేరు మార్చి 2 ప్రజాపాలన ప్రతినిధి :ఉక్రైన్ పై రష్యా దురాక్రమణ యుద్ధాన్ని ఆపాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, పి డి ఎస్ యు, పి వై ఎల్, ఐ ఎఫ్టీ యు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, అఖిలభారత రైతుకూలి సంఘం, మండలంకమిటీ ఆధ్వర్యంలో బుధవారం కూసుమంచి మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ప్రదర్శన కంటే ముందు %×ఖీఖ% పాలేరు ఏరియా కమిటీ కార్యదర్శి పగిడికత్తుల రామదాసుఅధ్యక్షతన సభను ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. సిపిఐ యం యల్ ప్రజాపంథా పార్టీ పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు, అఖిలభారత రైతుకూలి సంఘం ఏఐటీఏ నస్అఖిలభారత రైతుకూలి సంఘం ఏఐకె ఏం ఎస్ ఖమ్మం జిల్లా నాయకులు బందెల వెంకయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు కే సుబ్బారావ్, ప్రగతిశీల యువజన సంఘం పివైయల్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు బచ్చల కూర శ్రీనివాసరావు, పిడిఎస్యు పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు టీ మురళి కృష్ణ, గోకినేపల్లి మస్తాన్, నాయకులు సాయి మల్సూర్, ప్రేమ్, అఖిలభారత రైతుకూలి తదితరులు ప్రసంగించారు

## నిండు జీవితానికి రెండు చుక్కలు



కోరుట్ల, ఫిబ్రవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలము లోని ప్రాథమికఆరోగ్య కేంద్రం అయిలాపూర్ గ్రామంలో ఆదివారం రోజున పోలియో చుక్కల కార్యక్రమన్ని కోరుట్ల జెడ్పీటీసీ సభ్యురాలు దారిషెట్టి లావణ్య రాజేష్ లు ప్రారంభించారు. ఆనంతరం జెడ్పీటీసీ సభ్యురాలు దారిషెట్టి లావణ్య రాజేష్ మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెరాస మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ ధారిషెట్టి రాజేష్ , ఎంపీటీసీ చెపూరి కృష్ణారెడ్డి , ఉప సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి , ఎచ్.ఈ.ఓ భూమేశ్వర్ , సీ.ఎచ్.ఈ హరి , ఎచ్.ఎస్ జెస్సీ, ఏ.ఎన్.ఎం రజిత, ఆశ వర్కర్,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మార్పులు

ఊటూరి చిన్నమల్లయ్య బావిలోపడి చాలామంది ఆత్మహత్య చేసుకునే వారు. కొందరు కడుపునొప్పి భరించలేక బాయిలో పడి చనిపోయారు. కొందరు కుష్ఠువ్యాధి బాధతో అవమానాలు భరించలేక బాయిలో దూకి చనిపోయారు. దాసరి దుబ్బక్క భర్త పాండురోగంతో నొప్పులు భరించలేక అదే బాయిలోపడి చనిపోయాడు. ఎంతోమంది మహిళలు అత్తమామలు, భర్త పెట్టే హింసలు భరించలేక బాయిలోపడి చనిపోయేవారు. ఆ బాయిలో మధ్యాహ్నం దేవకన్యలు స్నానం చేస్తారని, అటు పోకూడదు, ఎత్తుకుపోతారని అని మా అమ్మ భయపెట్టేది. ఆనందం, రాజనర్సు, నేను, దాసరి నారాయణ పెండా పిడుకలకు, తాటిబుర్రలకు ఎండాకాలంలో పోతూ వస్తూ ధైర్యం చేసి ఆ బాయిలోకి తొంగి చూసేవాళ్ళం. మూడు గజాల లోతుగా నీళ్ళు స్వచ్ఛంగా నీలిరంగులో తలతల మెరిసేవి. ఆ బాయికి మేము డంకిని పంపు కింద స్నానం చేయడానికి తువాలు తీసుకొని పరుగుపరుగున బయలుదేరేవాళ్ళం. ఊర్లో మంచినీళ్ళ బావులు తక్కువ. కనుక అలా కాలకృత్యాలతోపాటు స్నానానికి మోతె చెరువుకు, రాంగోపాల్‌రావు డంకిన్ పంపుకాడికి, చిన్న మల్లయ్య బాయికాడికి వెళ్ళేవాళ్ళం. అక్కడ చిన్నా, పెద్దా కలిసి అనేక ముచ్చట్లు మాట్లాడుకునేవాళ్ళం. చాలామంది వారిలో చుట్టాలు, స్నేహితులే. వినాయక నిమజ్జనంలో చింతకుంట చెరువులో చేసేవారు. అది మోతే చెరువుతో, కంద చెరువుతో పోల్చితే అది చాలా చిన్న చెరువు. కాని ఎందుకో అందులో యేటా ఇద్దరు ముగ్గురు మునిగి చనిపోయేవారు. ఇంటిముందు పందిరి గుంజలకు పాకించి బీర, సొర, చిక్కుడు, కాకర కాయలు పండించడం. బావివద్ద చామగడ్డ, పొగాకు వృథా నీళ్లతో పండించేవాళ్ళం. ఇంటి సమీపంలోకి వచ్చే పెంపుడు మేకలను దొరకపట్టి పాలు పిండుకొని తాగేవాళ్ళం. ఆ మేకలు మా వంటశాలమీదికెల్లి ఇల్లు ఎక్కి గోనె పెంకులన్నీ తొక్కేవి. దాంతో వర్షాకాలం ఇల్లు ఊరిసేది.

మా ఇంటి తుమ్మచెట్టు తుమ్మకాయలు దంచి అందులో తుప్పు పట్టిన ఇనుప మేకులువగైరా వేసి నల్లని బొట్టు, కాటుక తయారు చేసేవాళ్ళం.కొద్దిగా వయస్సు ఎక్కువుంటే చాలు మాకన్నా పెద్దవాళ్ళు మమ్ములను హక్కులాగా అరెయ్ అని పిలవడం బాధించేది. లోలోన కోపం వచ్చేది. మేము ఎదిరించేవాళ్ళం. కొందరితో మాటలు మానేశాం. దాంతో అరెయ్ తురేయ్ బాగా తగ్గిపోయింది. పెద్ద గంగారెడ్డి, రామచందర్‌రావు వంటి బాగా సీనియర్లు మాత్రం అరేయ్ అనడం మానలేదు. మా ఇంట్లో కిరాయికున్న మా సీనియర్లు, మా బ్యాచ్‌మేట్‌లు రాత్రి భోజనం చేసిన తర్వాత అమ్మా అన్నం కూర మిగిలాయి అని అమ్మకు చెప్పేవారు. ఆ గిన్నెల్లో కొద్దికొద్దిగనే ఉండేవి. అవి తీసుకొని ఆ గిన్నెలు తోమి ఇవ్వడంకోసమే అలా మిగిలించారని చూడగానే అర్థమైపోయేది. అప్పుడప్పుడు ఆ గిన్నెలను అమ్మ నాచేత తోమించేది. వాళ్ళమీద కోపం వచ్చేది. రాజ్ కిషన్‌రావు అడ్వకేట్ ఇంట్లో ఏదో ఫంక్షన్‌కు వాలంటీరుగా పనిచేద్దామని చెప్పి నలువాల హనుమాండ్లు ఒప్పించి తరువాత కొంత డబ్బు ఇప్పించడం చాలా అవమానకరంగా అన్పించింది. నేను చేసిన వద్దన స్నేహితుడిగా కాకుండా, కూలివాడిగా చేసానా అనే అవమానం కలిగింది. వాళ్ళ చిన్న చెల్లెలు రత్నం కస్తూరి విజయ, కిస్టుబాయితోపాటు బాల్య స్నేహితురాలు. వాళ్ళన్న సురేందర్ మా సీనియర్ అయినప్పటికీ స్నేహితుడిగా ఉండేవాడు. మా ఇంటి పక్కనుండి వెళ్ళాల్సిన రోడ్డును వేయకుండా కస్తూరివాళు గోడలు పెట్టుకొని మూసివేయడం జరిగింది. దాంతో మా ఇల్లు డెడ్ ఎండ్ అయిపోయింది. మా ఇల్లు తర్వాత ఉన్న స్థలాలకు తోవ లేకుండా పోయింది. ఇరుగు పొరుగులో వుంటూ మధ్యతరగతి జీవితానికి ఎదిగిన ఉపాధ్యాయులు, పట్వారీలు నాకు, నాలాంటి వారికి ఎవరికీ ఉన్నత విద్య అవకాశాల గురించి, హాస్టళ్ళ గురించి, ప్రభుత్వ సౌకర్యాల గురించి, విద్యకు ఆధునిక అత్యున్నత ఉద్యోగాలకు గల సంబంధం గురించి వాటిని ఎలా సాధించుకోవచ్చో సాధన గురించి ఎవరూ చెప్పకపోవడం. ధైర్యం కలిగించకపోవడం ఒక విషాదకరమైన వాస్తవం. ఉప్పులంచ శంకర్, దాసరి రామస్వామి హైదరాబాద్ చేరి హైకో (నేటి ఆప్కో)లో గుమాస్తా ఉద్యోగం దొరికించుకొని డిగ్రీ, పి.జి. చదివారు. అలాంటి అవకాశం నాకు లేకపోవడం. బీడీలు చేయలేకపోతే ఏ పూటకు ఆ పూట రోజుల తరబడి ఉపవాసాలు వుండాల్సి వచ్చేది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## కొత్త పల్లి గ్రామంలో ఉపాధిహామీ పనివెంటనే ప్రారంబించాలిని నిరసన

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్




ఇబ్రహీంపట్నం మార్చి 2 ప్రజాపాలన ప్రతినిధి : కొత్త పల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో మీటింగ్ జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ పి అంజయ్య మాట్లాడుతూ ఇగ్రామంలో సుమారుగా 700 మంది వరకు ఉపాధి పని చేస్తారు . కూలీలా తో ఇప్పటివరకు కనీసం దరఖాస్తు తీసుకోక పోవడం దుర్మార్గం 100 రోజులు ముగిసిన వారు కొంత మంది ఉన్నప్పటికీ పనిరోజులు ఉన్న వారికీ కూడా పని కల్పించక పోవడం ప్రభుత్వానికి కూలీల మీద ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి అర్థం అవుతుంది వెంటనే.కూలీలందరికి పని కల్పించాలి. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.సమ్మర్ అలవెన్స్ ను తీసి వేస్తూ తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలి. ఎర్రటి ఎండలో 2. 3 గంటల వరకు పనిచేయాలనే నిబంధన తీసివేయాలి. మాస్టర్లో జాబ్ కార్డు నంబర్ కాకుండ తెలుగులో పేరు తో సహా ప్రింటూ చేయాలి . రోజు కూలీ 600 రూపాయలు ఇయ్యాలి. సంవత్సరానికి 200రోజులు పని కల్పించాలి . పేస్లిప్పులు ఇయ్యాలి . మెట్లను కొనసాగించి వారికీ పారితోషికం 6 రూపాయలు ఇయ్యాలి మెడికల్ కిట్లు అందు బాటులో ఉండాలి కూలీలందరి కి పని ముట్లు ఇయ్యాలి. అన్నిగారామాలలో వెంటనే పని ప్రారంభించాలి తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచి కావాలి జగన్ మాజీ పీల్డు అసిస్టెంట్ కే జంగయ్య ఈసందర్బంగావ్యవసాయ కార్మిక సంఘం. కూలీలా.నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు కే మల్లేష్. కార్యదర్శి పోలె శివ. స హ కా లు . టీ వెంకటయ్య.చిక్కుడు కృష్ణ. చిక్కుడు యాదయ్య. ఉ పాధ్యక్షులు శ్రీపతి యాదిరెడ్డి. కాలే రమేష్‌కోశధికారి ఎం యాదయ్య సభలు :-డి వెంకటయ్య. బి మల్లయ్య. డి కృష్ణారెడ్డి . కే నాగరాజు. కే చంద్రయ్య. %జష్ట్ర% జంగయ్య కే సామెలు. %జష్ట్ర% కృష్ణ. టీ రంగయ్య. కే కృష్ణ య్య డి గోపాల్ రెడ్డి కే జంగయ్య కే మల్లయ్య ఈ కార్యక్రమంలో మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి: అడిషనల్ సిడిపిఓ వీరభద్రమ్మ



మధిర మార్చి 2 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం నాగవరప్పాడు గ్రామాన్ని బుధవారం నాడుమహిళలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని మధిర అడిషనల్ సిడిపిఓ వీరభద్రమ్మ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నాగవరప్పాడు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మాలతి అంగన్వాడి టీచర్లు ఉషారాణి, సరిత ఆయాలు అక్కమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆనంద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు





వికారాబాద్ బ్యూరో 02 మార్చి ప్రజాపాలన : వికారాబాద్ టీఆరెస్ పార్టీ నాయకులు కొత్తగడి పిఏసీఎస్ వైస్ చైర్మన్ నర్సిములు, వికారాబాద్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మహిపాల్ జన్మదిన వేడుకలు బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఆనంద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నర్సిములు, మహిపాల్ లకు ఎమ్మెల్యే ఆనంద్ కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆరెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గయాజ్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు చాకలి పాండు, నాయకులు అనంత్ రెడ్డి, సుభాన్ రెడ్డి, విజయ్ కుమార్, షఫి తదితర నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్మన్ సునీత జాగరణ


తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :బషీరాబాద్ మండలంలోని జీవని శివాలయం దగ్గర జెడ్పీ చైర్మన్ సునీత సోమవారం రోజు చేశారు జాగరణ చేశారు తాండూరు మండల పరిధిలోని భూకైలాస్ లో సోమవారం రాత్రి 11 గంటలకు అగ్నిగుండం వేశారు శివరాత్రి సందర్భంగా గ్రామంలో కూడా శివాలయం కు పూజలు చేసి మంగళవారం భోజనం చేశారు భూకైలాసం ఎంపీ ముఖేష్ భూకైలాస్ మంగళవారం రోజు దర్శించారు మంగళవారం వివిధ ప్రాంతాల దగ్గర పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి జీవన్ గి గ్రామంలో ఇవాళ ఉత్సవాల సందర్భంగా ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో ఉన్నారు ఏర్పాట్లు జరిగాయి కుస్తీ పోటి ఏర్పాట్లు జరిగాయి నియోజకవర్గంలోని శివాలయం దగ్గర భక్తులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకున్నారు అనేకమంది ఇక్కడి నుండి శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లి దర్శనం చేసుకున్నారు శివరాత్రి పండుగ సందర్భంగా ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడిపారు శ్రీశైలం దేవాలయానికి మేడారం దేవాలయానికి ప్రత్యేకంగా బస్సులను నడిపినట్లు పవిత్ర తెలిపారు తాండూరు భూకైలాస్ లో అన్నదాన కార్యక్రమాలు చేశారు

## రా చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్



మేడిపల్లి, మార్చి2 (ప్రజాపాలన ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్లోని రా చెరువు సుందరీకరణ పనులను స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రూ 5 లక్షల రూపాయలతో రా చెరువు కట్ట పై చుట్టుముట్టు ఉన్న ప్రాంతాలలో ముళ్ల చెట్లను తొలగించుటకు జెసిబితో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రా చెరువును సుందరంగా అభివృద్ధి పరుస్తూ, వాకింగ్ టాక్ లు, స్ట్రీట్ లైట్లు ను ఏర్పాటు చేసి అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దుల సత్యనారాయణ , పలు కాలనీలు అధ్యక్షులు కృష్ణారెడ్డి , రమణారెడ్డి , భూష గణేష్, ఐలేష్ యాదవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి 2 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన %జ౧%. బాలు యాదవ్ గారికి 51,000రూపాయలు, %ూ%. కల్యాణి రెడ్డి గారికి 28,000రూపాయలు మరియు %దీ%. సిందూజ గారికి 16,500రూపాయలు మొత్తంగా 95,500రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంజూరు చేయించి ఈ రోజు తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, తెరాస ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు అల్వాల్ వెంకట్ రెడ్డి సి ఏ పీ ఎస్ వైస్ చైర్మన్ క్యామ శంకర్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తెరాస పార్టీ విద్యర్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,గొట్టం శ్రీశైలం,దండెటికర్ రవీందర్, చిందం రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల పందాలు ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర మార్చి 02 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మహాశివరాత్రి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ఎడ్ల పందాలు పందాలు పోటీ ప్రారంభించిన విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ మహాశివరాత్రిరి సందర్భం రైతులకు ఎడ్లల పందాలు నిర్వహించటం ముంందు దేవస్థానంకమిటీ వారికి అభినందనలు తెలుపుతూ కేసీఆర్ ప్రభుత్వంరైతు పక్షాన ఉండ్టే ప్రభుత్వాన్నిరైతు రాజ్యమ్టే తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ ఫలాలు తీసుకొచ్చినప్రభుత్వం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మృత్యుంజయ స్వామి దేవస్థానం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వర్లు, బిక్క ప్రసాద్ , రావూరి శీను, రంగిశెట్టి, కోటేశ్వరరావువాసిరెడ్డి నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, చావా వేణు, కోన నరేందర్ రెడ్డి, అబ్బూరి , అప్పారావు, రాఘవ వార్డు కౌన్సిలర్ నాగేశ్వరరావు పీ పి ప్రసాద్ హరీష్ కనుమూరు వెంకటేశ్వర్లు.

## భట్టి విక్రమార్క పాదయాత్ర (పీపుల్స్ మార్చ్)లో పాల్గొన్న మిరియాల రమణ



మధిర మార్చి 02 ప్రజా పాలన ప్రతినిధి :మధిర నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్కుని మధిర పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ ఆధ్వర్యంలో వ్హారి పాదయాత్ర సంఘీభావంగా పలువుర్ను నాయకుల్ను పరామర్శసీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర 4 రోజు ముదిగొండ మండలం కోదండ రామ పూర్ లో లిభట్టి విక్రమార్కలి తో కలిసి నడచిన మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకట రమణ గుప్తాలి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరం శెట్టి కిషోర్‌లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లిరంగా అప్పారావు, చిలివేరు బుచ్చి రామయ్యలి మొదలగు వారు పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా రామభక్త సీతా కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో కాటన్ బ్యాగ్స్ వితరణ



మధిర మార్చి 2 ప్రజా పాలన ప్రతినిధి పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మధిర శివరాత్రి జాతరలో భాగంగా బుధవారం నాడు మధిర సేవ సమితి ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని రామభక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో కలిసి ,కాటన్ బాగ్ ల వితరణ చేయటం జరిగింది, రెండవ రోజు కూడా జరిగింది. అనంతరం ఈ సందర్భంగా మధిర సేవా సమితిఉపాధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ శివాలయం ప్రాంగణంలోభక్తులకు, చిరువ్యాపారులకు ,ప్లాస్టిక్ వాడకం వల్ల అనర్థాలు ,చెట్ల పెంపకం వలన లాభాలు, అవయవ ధానం ఆవశ్యకత, చనిపోయాక కళ్లు దానం మొదలైన విషయాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం శివరాత్రి సందర్భంగా ఇలాంటి కార్యక్రమం చేయటం రామ భక్త సీత కళాపరిషత్ వారికి అభినందనలు తెలుపుతూ ముందు ప్రజలకు ఉ పయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమం లో మధిర సాంస్కృతిక సారధి , రామభక్త సీతయ్య కళాపరిషత్ సెక్రటరీ బాబ్లా,మధిర సేవాసమితి ఉధ్యక్షులు కోమటీడు శ్రీనివాస రావు, చిరు వ్యాపారుల అధ్యక్షులు, జర్నలిస్టు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ బాణాల శంకరాచారి, విధుల్లో ఉన్న ఆరోగ్య శాఖ సిబ్బంది,జానపద కళాకారులు లంకా కొండయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## బోరు వేయించి ప్రజలకు నీటి కష్టాలు తీర్చిన వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి



ఇబ్రహీంపట్నం మార్చి 2 ప్రజా పాలన ప్రతినిధి :బుదవారం ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీ పరిధి 8వార్డ్ లో గల ఇంద్రనగర్ కాలినిలో మున్సిపాలిటీ పురపాలక ఆమోదంతో వార్డ్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి రాబోయే ఎండ కాలం దృష్టిలో ఉంచుకుని బోర్ వేయించడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు కిరాణప్ప మరియు వార్డ్ అధ్యక్షులు నౌసు శివ,డోంకి శివ,దర్శన్,బాబు,మరియు కాలిని వాసులు సంతోషం వ్యక్తం చేసారు.



# గోల్డ్ మ్యాన్ వారసుడికి జోడీగా శ్రీలీ!



పెళ్లి సందడి సినిమా తో రాఘవేంద్ర రావు పరిచయం చేసిన శ్రీలీలా ఇప్పుడు టాలీవుడ్ ను దున్నేస్తోంది. మొదటి సినిమా పెళ్లి సందడి తీవ్రంగా నిరాశ పర్చింది. ఆ సినిమా అట్టర్ ఫ్లాప్ అవ్వడం మాత్రమే కాకుండా ఆమెకు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయినా కూడా అనూహ్యంగా శ్రీలీలా కు మంచి ఆఫర్లు వస్తున్నాయి. వరుసగా వస్తున్న ఆఫర్లకు తోడు అన్నట్లుగా ఈసారి డబుల్ ప్రాఫిట్ దక్కే ఒక డబుల్ ధమాకా ఆఫర్ దక్కింది.ప్రస్తుతం రవితేజ కు జోడీగా ధమాకా సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు మరో రెండు మూడు పెద్ద చిన్న సినిమాల్లో కూడా నటిస్తోంది. ఆ సినిమా లకు సంబంధించిన చిత్రీకరణ హడావుడిగా జరుగుతోంది. ఈ సమయంలోనే ఈ అమ్మడు కొత్త సినిమాకు సైన్ చేసింది. ఆ సినిమాకు గాను ఈ అమ్మడు పారితోషికంగా రెగ్యులర్ గా తీసుకుంటున్న పారితోషికంకు డబుల్ తీసుకుంటున్నట్లుగా సమాచారం అందుతోంది.అసలు విషయం ఏంటీ అంటే.. తెలుగు రాష్ట్రాలకు సుపరిచితుడు అయిన కన్నడ వ్యాపార వేత్త గాలి జనార్థన్ రెడ్డి తనయుడు కిరీటి ని హీరోగా పరిచయం చేసేందుకు సిద్దం అయ్యాడు. గోల్డ్ మ్యాన్ గా పేరు దక్కించుకున్న గాలి జనార్థన్ రెడ్డి ఇంట్లో పెళ్లి అంటేనే బాలీవుడ్ నుండి అన్ని వుడ్స్ వారి హడావుడి ఉంటుంది. ఫంక్షన్స్ కే వందల కోట్లు ఖర్చు చేసే గాలి వారు ఇప్పుడు కొడుకు హీరోగా పరిచయం కాబోతున్న నేపథ్యంలో ఏ స్థాయిలో ఖర్చు చేస్తాడో అర్థం చేసుకోవచ్చు.నిర్మాతగా వేరే వారి పేరు ఉన్నా కూడా పెట్టే ఖర్చు మొత్తం కూడా గాలి జనార్థన్ రెడ్డి అంటూ వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలో గాలి జనార్థన్ రెడ్డి తనయుడు కిరీటి హీరోగా పరిచయం కాబోతున్న నేపథ్యంలో భారీ బడ్జెట్ ను ఖర్చు చేస్తున్నారని తెలుస్తోంది. ఈ సినిమా ను సౌత్ ఇండియన్ భాషలు అన్నింటిలో కూడా విడుదల చేసే ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా కోసం శ్రీలీలా ను ఎంపిక చేయడం జరిగింది.పెళ్లి సందడి సినిమాతో మంచి స్టార్ డమ్ ను దక్కించుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకుంటుంది. దాంతో దాదాపుగా ఈమెకు కోటి వరకు పారితోషికం ముట్టజెప్పేందుకు సైతం నిర్మాతలు సిద్దంగా ఉన్నారు. స్టార్స్ కు జోడీగా అది కూడా కోటి పారితోషికం వస్తుండటంతో చిన్న హీరోలకు ఈమె నో చెబుతూ వస్తోంది. కాని గాలి కిరీటి కి జోడీగా నటించేందుకు మాత్రం ఈమె ఓకే చెప్పింది. కొత్త హీరోకు ఈమె ఓకే చెప్పింది అంటే ఖచ్చితంగా పారితోషికం భారీగా ఉండి ఉంటుంది అనడంలో సందేహం లేదు. ఈ కొత్త హీరో సినిమాకు శ్రీలీలా తీసుకుంటున్న పారితోషికం ఏకంగా రెండు కోట్ల రూపాయలుగా సమాచారం అందుతోంది. షూటింగ్ డేట్స్ పెంచితే అందుకు తగ్గ పారితోషికం కూడా ముందుగానే కమిట్ అయ్యారని తెలుస్తోంది. ఈ సినిమాను సాయి కొర్రపాటి నిర్మిస్తున్నాడు. గాలి జనార్థన్ రెడ్డి ఆయన వెనుక ఉంటాడనే టాక్ ఉంది.

# ఫైనల్ గా "గని" సినిమాకి కొత్త రిలీజ్ డేట్.!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ "గని". దర్శకుడు కిరణ్ కొర్రపాటి తెరకెక్కించిన ఈ చిత్రం వరుణ్ తేజ్ కెరీర్ లోనే మంచి అంచనాలు నెలకొల్పుకొని సిద్ధంగా ఉంది. అంతే కాకండా ఈ సినిమాకి వరుణ్ తేజ్ కూడా ఫిజికల్ గా చాలా కష్టపడ్డాడు.తన పర్సనాలిటీకి తగ్గట్టుగా సాలిడ్ బ్యాక్ డ్రాప్ ఎంచుకొని మంచి ఆసక్తి రేపాడు. అయితే ఈ సినిమా పలు కారణాల చేత అనేక సార్లు అలా వాయిదా పడుతూ వస్తుంది. మరి రీసెంట్ గా ఫిబ్రవరి 25న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం "భీమ్లా నాయక్" వల్ల మళ్ళీ వాయిదా పడింది.మరి అప్పుడే కొత్త రిలీజ్ డేట్ నే అందిస్తారని తెలిపారు. మరి ఇప్పుడు ఫైనల్ గా ఆ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. దీని ప్రకారం అయితే ఈ చిత్రాన్ని రానున్న ఏప్రిల్ 8 న రిలీజ్ చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రంలో వరుణ్ సరసన సాయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటించగా అల్లు బాబీ మరియు సిద్ధూ ముద్ద లు నిర్మాణం వహించారు.

# తుపాకీ పేల్చి ఫినిష్ చేసిన 'విక్రమ్'!


విశ్వనటుడు కమల్ హాసన్ కథానాయకుడిగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో భారీ యాక్షన్ ఎంటర్ టైన్ విక్రమ్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఖైదీ, మాస్టర్ చిత్రాలతో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకున్న లోకేష్ కనగరాజ్ ప్రతిభను మెచ్చి కమ్ ఇచ్చిన అవకాశం ఇది.స్క్రిప్ట్ దశలోనే కమల్ ని మెప్పించి ప్రశంసలందు కున్నాడు. దీంతో యాక్షన్ థ్రిల్లర్ ప్రకటన దగ్గర నుంచి అంచనాలు మొదలయ్యాయి. ఇక కమల్ పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ గ్లాన్స్ కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పా వచ్చింది. ఆ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఇక ఇందులో ప్రధాన విలన్ గా విజయ్ సేతు పతి నటించడం సినిమాకి మరో హైలైట్. మరో కీలక పాత్రలో మలయాళ నటుడు పహద్ పజిల్ నటిస్తున్నాడు. ఇలా సినిమాలో బెస్ట్ పెర్ఫార్మర్లు అంతా



భాగం కావడం తో విక్రమ్ పై అసాధారణమైన అంచనాలు నెలకొంటున్నాయి. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పూర్తిచేసింది. ఈ విషయాన్ని దర్శకుడు లోకేష్ కనగరాజ్ ట్విటర్ ఖాతా ద్వారా తెలిపారు. విక్రమ్ షూటింగ్ కోసం 110 రోజుల పాటు మా టీమ్ అంతా ఎంతో కష్టపడి ఇష్టపడి పనిచేసింది. వారి అసాధారణమైన కృషికి ధన్యవాదాలు. కమల్ హాసన్..విజయ్ సేతుపతి..పహద్ పాజిల్..అనిరుద్ ఌ విక్రమ్ అని లోకేష్ ట్వీట్ చేసారు. అలాగే చివరి రోజు షూటింగ్ కి సంబంధించిన చిన్న వీడియోను కూడా పంచుకు న్నారు. ఇందులో పహిద్ పసిల్ తుపాకీ పేల్చుతున్న దృశ్యం కనిపిస్తోంది. ఆ పక్కనే లోకేష్ కనగరాజు ఉన్నాడు. మరోవైపు సినిమాకి సంబంధించిన టీమ్ సభ్యులు ఉన్నారు. షూటింగ్ ముగిసిందని లోకేష్ తెలియజేసినప్పుడు.. ఫహద్ "పార్టీ లేదా పుష్పా?" అని అడిగాడు. ఇది వీడియోలో హైలైట్. స్టార్ కాస్ట్తో పాటు.. ఈ చిత్రంలో కాళిదాస్ జయరామ్.. నరైన్.. అర్జున్ దాస్ – శివాని నారాయణన్ కూడా సహాయక పాత్రల్లో నటిస్తున్నారు. ఇక విక్రమ్ లో కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటించడమే కాకుండా.. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్పై ఆర్ మహేంద్రన్తో కలిసి చిత్ర నిర్మాణంలో భాగమయ్యారు. ఈ యాక్షన్ థ్లిర్ ని అన్ని పనులు పూర్తి చేసి వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని దర్శకుడు తెలిపారు. అభిమానుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉంటుందని లోకేష్ చెప్పకనే చెప్పారు. ఆయన గత సినిమా ఖైదీ మాస్ సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్ కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ పెద్ద సక్సెస్ అయింది. ఆ సినిమాతో లోకేష్ కి సౌత్ లో మంచి పేరొచ్చింది. ఆ తర్వాత విజయ్ మాస్టర్ సినిమాతో అవాకశం ఇచ్చారు. అటుపై కమల్ హసన్ అందే పంథాలో ఛాన్స్ ఇచ్చారు.

# మన రెండు సినిమాలు ఆ బాలీవుడ్ హీరోను సూపర్ స్టార్ చేశాయి

బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ కబీర్ సింగ్ సినిమాకు ముందు 20 కోట్లకు కాస్త అటు ఇటు పారితోషికం తీసుకునేవాడు. కాని కబీర్ సింగ్ సక్సెస్ అవ్వడంతో అనూహ్యంగా ఆయన పారితోషికం అమాంతం పెరిగింది. కబీర్ సింగ్ లో ఆయన నటన అభిమానులను పెంచడం మాత్రమే కాకుండా ఆయన స్థాయిని పెంచింది. వంద కోట్లకు పైగా వసూళ్లు దక్కించుకున్న షాహిద్ కపూర్ ఇప్పుడు అంతకు మించి అన్నట్లుగా జెర్సీ సినిమా తో రాబోతున్నాడు.షాహిద్ కపూర్ హీరోగా రూపొందిన జెర్సీ సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. దాదాపుగా 150 కోట్లు ప్రీ రిలీజ్ బిజినెస్ అయినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఏప్రిల్ 14న విడుదల కాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ పూర్తి అయ్యి చాలా రోజులు అయ్యింది. కరోనా వల్ల సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తుంది. ఎట్టకేలకు సినిమా ను విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.తెలుగులో నాని హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన జెర్సీకి ఈ జెర్సీ రీమేక్ అనే విషయం తెల్సిందే. జెర్సీ రీమేక్ లో షాహిద్ కపూర్ లుక్ మరియు యాక్షన్ విడుదలకు ముందే మంచి టాక్ ను దక్కించుకుంది. ఈ రీమేక్ ను తెలుగు నిర్మాతలు అయిన దిల్ రాజు.. అల్లు అరవింద్ మరియు నాగ వంశీలు కలిసి నిర్మించారు.



ఈ సినిమా కోసం షాహిద్ కపూర్ దాదాపుగా 32.5 కోట్ల రూపాయలను పారితోషికంగా తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

# అందుకే హీరోగా చేయడం మానేశాను: జగపతిబాబు


తమిళ .. మలయాళ .. తెలుగు భాషల్లో దుల్కర్ కి మంచి క్రేజ్ ఉంది. మలయాళంలో స్టార్ హీరోగా కొనసాగుతున్న ఆయనకి తెలుగు .. తమిళ భాషల్లోనూ మంచి మార్కెట్ ఉంది. ఇప్పుడిప్పుడే తెలుగు ప్రేక్షకులకు ఆయన మరింత చేరువవుతున్నాడు. ఆయన తాజా చిత్రంగా రూపొందిన 'హే సినామిక' తమిళంతో పాటు తెలుగులోను ఈ నెల 3వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. కాజల్ .. అదితీ రావు కథానాయి కలుగా అలరించనున్నా రు. పలు చిత్రాలకు డాన్స్ మాస్టర్ గా పని చేసిన బృందా మాస్టర్ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు.ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి జగపతిబాబు .. సురేశ్ బాబు .. నాగచైతన్య తదిత రులు హాజరయ్యారు. జగపతిబాబు మాట్లాడుతూ .. "డాన్స్ లో నాకు గురు బృందా మాస్టర్. పాపం నా కోసం ఆమె చాలా



కష్టపడింది.నాకు తెలిసి బృందా మాస్టర్ కెరియర్లో నేను మోస్ట్ డిఫికల్ట్ హీరోనై ఉంటాను. అందుకే నేను హీరోగా చేయడం మానేశాను కూడా. చిన్నపిల్లలకు నడక నేర్పినట్టుగా ఆమె నాకు డాన్స్ నేర్పించింది. కళా మాస్టర్ దగ్గర బృంద అసిస్టెంట్ గా చేస్తున్నప్పుడే ఆమె టాలెంట్ గురించి అంతా చెప్పుకునేవారు. అప్పటి నుంచి ఆమె ఎంతమందితో కలిసి పనిచేసిందో లెక్కేలేదు.బృంద అంటే ఇప్పటికీ హీరోలకు .. హీరోయిన్లకు .. దర్శక నిర్మాతలకు అందరికీ చాలా ఇష్టం. తాను డైరెక్షన్ చేసిన ఈ సినిమా ఈ నెల 3వ తేదీన విడుదలవుతోంది. అందుకు నేను ఆమెకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నాను. దుల్కర్ ను నేను చాలా రోజుల తరువాత కలుస్తున్నాను. ఒకసారి కేరళలో వాళ్ల ఫాదర్ మమ్ముట్టి సినిమా షూటింగులో ఉన్నాను. అప్పుడు ఒక కారు అక్కడి నుంచి దూసుకుపోయింది .. అందులో దుల్కర్ ఉన్నాడు. ఇప్పుడు అతని కెరియర్ కూడా అలాగే దూసుకుపోతోంది. తను చాలా ఇంటెలిజెంట్ హీరో.'కురుప్' లాంటి ఒక కథను అర్థం చేసుకోవడమే చాలా కష్టమైన విషయం. కానీ ఆ సినిమాలో ఆయన అద్భుతంగా చేశాడు. అందుకే ఆయన చాలా ఇంటెలిజెంట్ అని చెబుతున్నాను. ఇక కాజల్ .. అతిథిరావులతో కలిసి గతంలో నేను చేశాను. ఇక ఇక్కడ ఉన్న చైతూ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు .. తను నిజంగా బంగారమే.ఇక సురేశ్ బాబు నాకు మంచి ఫ్రెండ్. ఇద్దరం కలిసి చేసిన వెధవ పనులు .. మంచి పనులు చాలా ఉన్నాయి. అవన్నీ ఇక్కడ చెప్పకూడదు. బృందా మాస్టర్ కాల్ చేసిన నన్ను రమ్మని చెప్పినప్పుడు నేను రావడం వలన ఒక్క టికెట్టు కూడా తెగదు అన్నాను. మీ బ్లెస్సింగ్స్ కావాలని అంది. గురువుకి బ్లెస్సింగ్స్ ఇచ్చే అవకాశం వచ్చినందుకు హ్యాపీగా ఉంది" అంటూ నవ్వేశారు.

# మాస్ అండ్ ఎంటర్టైనింగ్ గా సూర్య "ఈటి" సాలిడ్ ట్రైలర్.!

కోలీవుడ్ తో పాటి మన తెలుగు మార్కెట్ లో కూడా మంచి ఫేమ్ ఉన్న అతి తక్కువ మంది స్టార్ హీరోస్ లో సూర్య కూడా ఒకరు. మరి సూర్య హీరోగా చాలా కాలం తర్వాత తీస్తున్న పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ చిత్రమే "ఈటి"(ఎవరికీ తలవంచడు). మొదటి నుంచి కూడా మంచి అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రం నుంచి సాలిడ్ ట్రైలర్ కట్ ని ఇప్పుడు రౌడీ హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేసాడు.అయితే ఈ ట్రైలర్ మాత్రం మొదట టీజర్ కంటే మాంచి మాసివ్ గా ఉందని చెప్పాలి. మొదటగా సూర్య కోసం చెప్పుకున్నట్టయితే తన పాత్రని ఆసక్తికరంగా స్టార్ట్ చేసారు. తాను ఒకటి అవ్వాలి అనుకుంటే కాలం ఇంకొకటి చేసింది అంటూ మంచి ఎంటర్టైనింగ్ విజువల్స్ తో కనిపించింది.అలాగే హీరోయిన్ ప్రియాంకా మోహన్ తో కూడా సూర్య కి మంచి కెమిస్ట్రీ ఈ ట్రైలర్ లో కనిపించింది. అలాగే విలన్ గా కనిపిస్తున్న వినయ్ రాయ్ రోల్ కూడా సినిమాలో కీలకంగా ఉండేలా కనిపిస్తుంది. ఇంకా సూర్య వేరియేషన్స్ తో పాటు ట్రైలర్ లో తన సొంత డబ్బింగ్ లో వినిపించిన డైలాగ్స్ కూడా మంచి ఎఫెక్టీవ్ గా ఉన్నాయి. ఇలా ఓవరాల్ గా దర్శకుడు పాండిరాజ్ అయితే మాస్ అండ్ ఎంటర్టైనింగ్ గా ఈ ట్రైలర్ ని మలిచారు. అలాగే ఈ ట్రైలర్ లో మరో హైలైట్ గా డి ఇమన్ ఇచ్చిన బ్యాక్గ్రౌండ్ స్కోర్ అని కూడా చెప్పాలి. మరి ఈ మార్చ్ 10న పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం ఎలా ఉంటుందో చూడాలి.




PAY BACK TO SOCIETY
SNEHA CLUB

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989